అమృతాంజనము
దివ్యామృతము

ఆంధ్రపత్రిక

నవరత్న తైలము
మహాభృంగరాజ తైలము
పెంట్రుకలనుగలవియరు
తలబాధలను నివారించును

The Andhra Patrika - Madras సంపుటం 45. సంచిక 24 FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO శుక్రవారం 25-4-1958 Reg. No. M. 1118 6 పుటలు 7 నయాపైసలు

"ఆహారధాన్యాల విషయంలో ఎక్కడో పెద్ద లోపం వున్నది"

వ్యాపార రంగంలో సిబ్బందిజీతాలకు పరిమితి

నిర్ణయించడం సాధ్యంకాదని ప్రభుత్వ భావం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23: ప్రభుత్వ, వ్యాపార రంగాలలోని ఉద్యోగుల జీతాలలో తేడాలను తొలగించేందుకుగాను వ్యాపారరంగంలోని జీతాలపై పరిమితిని నిర్ణయించాలని లోక్‌సభ అంచనాలసంఘంచేసిన సిఫార్సును భారతప్రభుత్వం నిరాకరించింది. ఇలా జీతాల పరిమితిని నిర్ణయించడం సాధ్యంకాదనీ, అభ్యుదయకరమైన పన్ను విధానాన్ని అనుసరించడమే దీనికి తగిన మార్గమనీ ప్రభుత్వం ప్రత్యుత్తరం ఇచ్చింది.

నేడు లోక్‌సభకు నివేదింపబడిన అందవాల సంఘం 19వ నివేదికలో ఈ విషయాన్ని జల్లడి చేశారు. జాతీయంచేసిన పారిశ్రామిక సంస్థల పరిపాలన, వ్యవస్థలకు సంబంధించి 16వ నివేదికలో చేసిన సిఫార్సులను ఎంతవరకూ ప్రభుత్వం అమలుపరచిందీ ఈ నివేదికలో తెలిపారు.

వివిధప్రభుత్వ సంస్థలలోను సంక్షేమ పథకాలను ఒక ప్రమాణానికి తీసుకురావాలన్న సూచన పరిశీలనలో ఉన్నదని ప్రభుత్వం తెలిపింది. వివిధ రకాల కృషులకు ఒకే ప్రమాణానికి తీసుకురావాలన్న సిఫార్సునుకూడా ప్రభుత్వంలో పరిశీలిస్తున్నది. ఐతే తక్కువ జీతాలవారిగా గృహాలను నిర్మించే విధానాన్ని విరమించాలనే దృక్పథంతోనే ప్రభుత్వం వ్యవహరిస్తోందని తెలిపారు.

ప్రభుత్వం స్వయంగాగాని, ప్రభుత్వం ఏర్పాటు చేసే సంస్థగాని, ప్రభుత్వం వాటాలుకొన్న కంపెనీలుగాని నిర్వహించే ప్రభుత్వ వ్యాపార సంస్థలలో ఉన్నతపదవులను నూతనంగా కలిగివున్న పారిశ్రామిక నిర్వహణ శ్రేణి ఉద్యోగులను నియమిస్తారు.

ఏ ఒక్క ప్రాంతంలో మాత్రమే కాక, ప్రభుత్వ పరిశ్రమలను దేశం అంతటా వికేంద్రీకరించాలన్న సూచనకు సమాధానం ఇస్తూ ఇదే ప్రభుత్వ విధానమని తెలిపారు. వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధిచేయాలని అందవాలసంఘం సూచించింది.

ప్రభుత్వం పరిశ్రమలలో మొత్తం పెట్టుబడిలో కనీసం వాలుగోవంతు పెట్టుబడిని ప్రజలనుండి వసూలు చేయాలని ఇదివరలో చేసిన సూచనను మళ్ళీ ఈ సంఘం ప్రభుత్వ దృష్టికి తెచ్చింది. ఇందువల్ల జాతీయాభివృద్ధి కార్యక్రమాలలో ప్రజలు పాలొనడానికీ, వాటాదారుల పర్యవేక్షణ కొరకుగా సంస్థలు చక్కగా పనిచేయడానికి అవకాశం కలుగుతుందన్నారు. ఇందుకు సంబంధించిన ప్రతి విషయాన్నీ వేరు వేరుగా పరిశీలించాలన్న ప్రభుత్వ భావంతో ఈ సంఘం ఏకీభవించింది.

ప్రభుత్వ సంస్థలలో డైరెక్టర్ల మండలిని నియమించడానికి మారుగా, ఒక మేనేజింగ్ డైరెక్టర్‌ను కాని, ముగ్గురు, లేదా నలుగురు అనుభవంగల మేనేజింగ్ డైరెక్టర్లనుగాని నియమించాలని ఇదివరలో ఈ సంఘం సూచించింది. ప్రస్తుతం ఉన్న డైరెక్టర్ల మండలుల నిర్వహణపై తగిన అనుభవం రాలేదనీ, అందువల్ల మరికొంతకాలంపాటు పరిశీలించి, ఆ తరువాత ఈ విషయాన్ని పునర్విమర్శించాలనీ ప్రభుత్వం తెలిపింది. తమ సిబ్బందిని అమలుచేయడంవల్ల ఆర్థిక, పరిపాలనా సంబంధాలలో స్వాతంత్ర్యంగల వ్యవహార పద్ధతులో సంస్థలు పనిచేయడానికీ, ఈ సంస్థలనుండి ప్రభుత్వం లెక్కలను, వివరాలను పొందడానికీ అవకాశం అధికంగా ఉంటుందనీ ఈ సంఘం అభిప్రాయపడింది. అంటే ఈ సంస్థలు స్వతంత్రంగా వ్యవహరించడం ప్రభుత్వానికి పద్దు చెప్పవలసి ఉంటుంది.

రష్యా నిర్ణయంపట్ల నాసర్ సంతోషం

కైరో, ఏప్రిల్ 24: అణ్వస్త్ర పరీక్షల నిలుపుదలను గురించి రష్యా ప్రకటించిన నిర్ణయాన్ని అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు శ్రీ నాసర్ స్వాగతించారు.

శ్రీశైలానికి మంచినీళ్ల సప్లయి సౌకర్యం

ముఖ్యమంత్రి హామీ

హైదరాబాదు ఏప్రిల్ 24: శ్రీశైలానికి వీలైనంత త్వరగా మంచినీటి సప్లయి సౌకర్యం ఏర్పాటు చేయిందానికి ప్రభుత్వం శాయశక్తులా యత్నిస్తుందని ముఖ్యమంత్రి శ్రీనీలం సంజీవరెడ్డి హామీ ఇచ్చారు.

శ్రీశైలక్షేత్రాన్ని ఈ నెల 22వ నాడు ముఖ్యమంత్రి రాజధానికి తిరిగి వచ్చారు. శ్రీశైలంలో యాత్రికుల కోసం కట్టించిన విశ్రాంతి గృహాలను ముఖ్యమంత్రికి దేవాదాయ, ధర్మాదాయాలశాఖ కమీషనరు, శ్రీ పెడిలక్ష్మయ్య చూపించారు. శ్రీశైలం క్షేత్రానికి మంచినీటి సప్లయి సౌకర్యం ఏర్పాటు చెయ్యడానికి వినియోగపడే పోట్లను ముఖ్యమంత్రి చూచారు. నీనుల చెరువు, హటకేశ్వరం బావి, ఇంకా కొన్ని ఊటబావులను ముఖ్యమంత్రి చూచారు. శ్రీశైలక్షేత్రానికి వీలైనంత త్వరగా మంచినీటి సప్లయి సౌకర్యం ఏర్పాటు చేయించేందుకు ప్రభుత్వం శాయశక్తులా యత్నిస్తుందని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. శ్రీ కుప్పా పిరరాఘవశాస్త్రి చెప్పిన శ్రీశైలదేవస్థానం వారికథకు ముఖ్యమంత్రి హాజరైనారు. విశ్రాంతిగృహాలనిర్మాణం పనిబాగానే జరుగుతున్నందుకు ముఖ్యమంత్రి పంతొమ్మిదివల్లడించారు.

కర్నూలునుంచి ఒకటి, నూర్కిపురం నుంచి ఇంకొకటి రెండు బస్సులు శ్రీశైలానికి రోజూవస్తున్నవి. శ్రీశైలేశ్వరుణ్ణి రోజూ ఉదయం తొమ్మిది పదిగంటలమధ్యం యాత్రికులు దర్శనం చేసుకోవచ్చు. రు 1 ఖుసుం చెల్లించగలవారు తాము ఏలించుగార్పన చెయ్యవచ్చు. దేవాలయ ఖర్చులకు పనిపోయే ఆదాయం లేనందున ఇటువంటి ఏర్పాటు చేయవలసి వచ్చిందని దేవాదాయ ధర్మాదాయాలశాఖ కమీషనరు చెప్పారు.

గోదావరిపై పూర్తి నిషేధం

చెల్లుతుందని సుప్రీంకోర్టు తీర్పు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23: గోవులు దూడలు, దున్నలవధపై పూర్తి నిషేధం సక్రమం, రాజ్యాంగ విరుద్ధం అని సుప్రీంకోర్టు ఇవ్వాళ నిర్ణయించారు. పాలు ఇచ్చేవి, పనిచేసే గేదెలు, ఆబోతులు, దున్నలవధ నిషేధంకూడా సక్రమమేగాక చెల్లుతుందని సుప్రీంకోర్టు భావించారు.

అయితే ఎండిపోయిన గేదెలు, పనికిరాని ఎద్దులు దున్నలను పూర్తిగా చంపకూడదనటం ప్రజావసరాల దృష్ట్యా సబబుకాదని భావించారు.

ఈ నిర్ణయాన్ని పురస్కరించుకొని బీహారు ప్రభుత్వం అభివృద్ధి చట్టంలో గోవులు, ఆవుదూడలు గేదెదూడల వధను పూర్తిగా నిషేధిస్తున్న భాగం చెల్లుతుందన్నారు. వానియొక్క ఉపయోగం నిర్ణయానికి సూత్రాలు ఏమీ నిర్ణయించకుండా పూర్తిగా గేదెలు, ఆబోతులు, ఎద్దుల వధను నిషేధించటం మాత్రం రాజ్యాంగ సూత్రం 19 (1) (జి) కి విరుద్ధమనీ అంగీకరించిన ఆ భాగం చెల్లదని చెప్పారు.

తూర్పు పాకిస్తాన్‌లో పదివేలమంది మరణం

కలరా, మశూచి ఉధృతంగా ఉన్నట్లు వార్తలు

ఢాక్కా, ఏప్రిల్ 23: కలరా, మశూచి వ్యాధులవల్ల తూర్పు పాకిస్తాన్‌లో గత 23 రోజుల్లో సుమారు పదివేలమంది మరణించినట్లు రాష్ట్ర ఆరోగ్య శాఖ వర్గాలద్వారా తెలుస్తోంది. ఇది కేవలం ఉజ్జాయింపు సంఖ్యేనని, గ్రామాల్లోని మరణాల సంఖ్య సరిగా తెలియదని వారు అంటున్నారు.

భారత ప్రభుత్వం ఇవ్వాళ కలరా వున్నచోట పశ్చిమ బెంగాల్ తూర్పు పాకిస్తాన్ సరిహద్దుల్లో క్వారంటైన్ నిర్బంధాలను అమలు జరిపింది.

ఏప్రిల్ ప్రారంభంలో తూర్పు పాకిస్తాన్‌కు చెందిన రెండు ఉపరాష్ట్ర జిల్లాలలో మశూచి ప్రారంభమై జూన్వంగా నూరి రాష్ట్రం అంతటా వ్యాపించింది.

డెల్టాలోనేగాక రాయలసీమలోనూ నీల్వలున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడి

("ఆంధ్రపత్రిక" విలేఖరి)

హైదరాబాదు, ఏప్రిల్ 24: "రాష్ట్రంలో ఆహారధాన్యాలస్థితిలో ఎక్కడో పెద్ద లోపం జరిగింది. అందువల్లనే సారవంతమైన కృష్ణా, గుంటూరు జిల్లాలలో నేకాక మామూలుగా కరువుప్రాంతమైన రాయలసీమలో కూడా బియ్యం నిలవలు విపరీతంగా ఉండడం ఒక చెంపా, మరొకచెంప రాష్ట్రరాజధానిలోనూ, ఇతర పారిశ్రామిక నగరాలలోనూ ధరలు విపరీతంగా పెరిగిపోవడమూ జరిగినవి" అని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి అన్నారు.

తాను ఢిల్లీకి బయలుదేరి వెళ్లకముందే ఈ సమస్యను పరిశీలించి, ఏమి చెయ్యడానికి వీలయ్యేదీ ఆలోచిస్తానని పత్రికల ప్రతినిధులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఇవ్వాళ చెప్పారు. ఇంకా ఇలా అన్నారు: అనంతపురం జిల్లాలోని మాస్వ్వగ్రామంలో కేంద్రప్రభుత్వం నిర్ణయించిన ధరకంటే తక్కువ ధరకైనాసరే అమ్మడానికి సిద్ధంగాఉన్నవారుకొనేవారు కనిపించడం లేదని వ్యవసాయదారులు కలతపడుతున్నారు. అటు వ్యవసాయ దారులకూనీ, ఇటు వినియోగదార్లకు కానీ ప్రయోజనకరం కానీ ఈ ఆయోమయతకి ఎవరినీ నేను నెపమెన్నడం లేదు. ఈ వ్యవహార మంతటినీ జాగ్రత్తగా పరిశీలించి ఏమిచెయ్యడానికి వీలైనదీ ఆలోచిస్తాను."

కమ్యూనిస్టు దేశాలతో వాణిజ్య సమాలోచన

అమెరికా తిరస్కారం

జెనీవా, ఏప్రిల్ 23: మంత్రుల స్థాయిలో ఐరోపా ప్రాక్పశ్చిమ రాజ్యాలమధ్య వాణిజ్య వ్యవహారాలను గూర్చి మంతనాలు సాగాలని రష్యా చేసిన సూచనను అమెరికా, బ్రిటన్‌లు తిరస్కరించాయి.

లోక్‌సభలో సభ్యుల ప్రసంగాలు

డబ్బు ఇస్తే సరఫరా చేస్తామని సభాపతి వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23: లోక్‌సభలో చేసిన ప్రసంగాల నకళ్లను రుసుము చెల్లిస్తే సరఫరా చేయిస్తామని సభాపతి శ్రీ అనంతశయనం అయ్యంగారి ఇవ్వాళ సభ్యులకు తెలియజేశారు.

"సభ్యులు సభలో చేసిన ప్రసంగాల నకళ్లను డబ్బు ఇచ్చి తీసుకొని నియోజకవర్గాలకు పంపుకోవచ్చును. అటువంటి పద్ధతి ఇంగ్లండులో అమల్లో వున్నట్లు వింటాను" అని అన్నారు.

శ్రీ జైపాల్ సింగ్: లేదు.

సభాపతి: పోనీయండి. నేను ప్రారంభిస్తాను. ఆక్షేపణ నేనే పుచ్చుకుంటాను. నియోజకవర్గాలకు తిమి విధులను సక్రమంగా నెరవేర్చటంలో సహాయపడటానికి నేను సిద్ధంగావున్నాను. భగవంతుడు చల్లగా వుంటే వారు మళ్ళీ సభ్యులుగా ఎన్నికకావచ్చు.

జెనీవాలో 11 రాజ్యాల విదేశాంగ మంత్రుల సభ

పశ్చిమదేశాలకు శ్రీ గ్రోమికో సూచన

లండన్, ఏప్రిల్ 23: స్విట్జర్లాండులో త్వరలో అధినాయక సమావేశాన్ని గూర్చి ఆలోచించడానికి ఆయా రాజ్యాల విదేశాంగ మంత్రులు జెనీవా సమావేశం కావడం గురించిన రష్యా విదేశాంగమంత్రి, అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, రాయబారులకు వేరు వేరుగా తెలియజేసినట్లు 'హూమన్‌టో' అనే ఫ్రెంచి కమ్యూనిస్టు పత్రిక ఒక వారము ప్రకటించింది.

జనీవాలో జరిగే ఈ సభికు అట్లాంటిక్ మండలం తరఫున అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, ఇటలీలు, వార్సా మండలం తరఫున రష్యా, పోలండు, చెకోస్లొవేకియా, రుమేనియాలు, తటస్థులలో భారతదేశం, స్వీడన్, యుగోస్లావియాలు, మొత్తం 11 రాజ్యాలు పాల్గొనాలనిగూడా శ్రీ గ్రోమికో సూచించినట్లు ఈ పత్రిక మాస్కో విలేఖరి వ్రాశాడు.

అయితే ఈ వార్త ఎంతవరకు నిజమో తెలియడంలేదు. బ్రిటిష్ విదేశాంగ శాఖవారు, ఈ సూచనసంగతి తమకు ఏమీ తెలియదని అన్నారు.

రాయబారుల మంతనాలు

మాస్కోలోని పాశ్చాత్య రాజ్యాల రాయబారులను రష్యా విదేశాంగ మంత్రి విడివిడిగా చూడటాన్ని గూర్చి బ్రిటిష్ విదేశాంగమంత్రి శ్రీ సిల్విన్ లాయడ్ కామన్స్ సభలో ఒక ప్రకటన చేశారు. ఈ విడివిడి మంతనాలు వృథా కాలయాపనం క్రిందకు వస్తాయని ఆయన చెప్పారు.

రష్యా విదేశాంగమంత్రి ఒక్కవరుస ఒక్కొక్క రాయబారితోనూ మాటాడారు. ఆ రాయబారులను ముగుర్ని ఒక్కసారి చూడ్డానికి, ఆయిన ఇంకా అంగీకరించలేదు అని గూడా శ్రీ లాయడ్ వెల్లడిచేశారు.

ఈ విషయాన్ని గూర్చి ఇప్పుడు అమెరికా, ఫ్రాన్సులతో తాము తిరప్రత్యుత్తరాలు జరుపుతున్నట్లు గూడా ఆయన తెలియజేశారు.

అంతర్జాతీయ ఇంకో ఉత్తరం

ఇక ఈ అధినాయక సమావేశాన్ని గురించి తమ అభిప్రాయాలు ఏమిటో వివరిస్తూ, బ్రిటన్, అమెరికా, ఫ్రాన్స్ సమిష్టిగా ఇంకో ఉత్తరాన్ని వ్రాయాలని ఆలోచన చేస్తున్నట్లు బ్రిటిష్ విదేశాంగశాఖ అధికారులు తెలియజేస్తున్నారు. త్వరలోనే ఈ పని జరగవలసినదనీ గూడా వారు భావిస్తున్నారు. ఈ వ్యవహారాన్ని తేల్చుకోవడం వాషింగ్టన్‌లో బ్రిటిష్, ఫ్రెంచి రాయబారులు, అమెరికా విదేశాంగ శాఖను కలుసుకొని మాట్లాడుతారని తెలుస్తోంది.

బుకిత్తింగికి 7 మైళ్లలో ఇండోనేషియా సైన్యాలు

ఉత్తర సెలిబెస్‌లోకూడ ముందంజ

జకర్తా, ఏప్రిల్ 23: తిరుగుబాటుదార్ల రాజధానియైన బుకిత్తింగికి 7 మైళ్ళదూరంలో ఇండోనేషియా ప్రభుత్వ సైన్యాలున్నాయని జకర్తా రేడియో ప్రకటించింది. ఉత్తర సెలిబెస్‌లో కేంద్ర ప్రభుత్వ సైన్యాలు ముందంజ వేస్తున్నాయనీ, తిరుగుబాటుదార్ల అధీనంలోని ప్రాంతంలో ప్రజలు ఆహారం, మందులు లేక బాధపడుతున్నారనీ కూడా ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

సెలిబెస్‌లో కేంద్రం వశమైన జిల్లాలలోని ప్రజలకు అవసరమైన ఆహారధాన్యాలను పంపుతున్నారు. కొనడచ్, జపాన్ ప్రభుత్వాల పరిపాలనలో మాదిరిగా తిరుగుబాటుదార్ల అధీనంలో ఉన్న ప్రాంతాలలోని ప్రజలు అనేక దురవస్థలకు గురి అవుతున్నారని జకర్తా రేడియో ప్రకటించింది.

కేంద్ర సుమత్రాలో మరో కీలక ప్రాంతమైన అలాహాన్ పాంజంగ్‌ను కూడా ఇండోనేషియా సైన్యాలు వశపరచుకొన్నాయని, ఇక పీఠం సోలోక్‌పై దాడికి సిద్ధంగాఉన్నారనీ ఈ ప్రకటనలో తెలిపారు. బుకిత్తింగికైనా ప్రభుత్వసైన్యాలు పురోగమిస్తున్నాయనీ, సోలోక్‌ను చుట్టుముట్టుతున్నాయనీ, త్వరలోనే ఈ నగరంకూడా తమవంశం కిందకు వస్తుందని కేంద్ర ప్రభుత్వం తెలిపారు. పాదాంగ్ కు తూర్పు ప్రాంతంనుండి ఒకదళం, సీడిజాంగ్ వైపునుండి మరోదళం సోలోక్‌ను చుట్టుముట్టుతున్నాయి. లాడాంగ్ పాడి సమీపంలోని ఒకపట్టణం కేంద్రం వశమైంది. కాని తిరుగుబాటుదారి నుండి దెబ్బకోతగ ప్రతిఘటన ఏమీ లేదు.

తిరుగుబాటుదార్లపై తాము తీసికొంటున్న చర్యలపై విలేకరుల భావాలను గురించి ప్రధానోద్యోగులతో ఇండోనేషియా ప్రధాని డాక్టర్ జువాండా సంప్రదింపులు జరిపారు. వచ్చేవారంలో ఇండోనేషియా తీరానికి సమీపంగా మనిలా కూటమి జరపదలచిన నావికావిన్యాసాలను గురించికూడా వీరు చర్చించారు.

సేవకు, సాహసానికి బహుమతులు

భారత రెడ్‌క్రాస్ సంఘమండలి ఏర్పాటు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23: భారత రెడ్‌క్రాస్ సంఘమండలి ఈ సంవత్సరంనుండి రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలనుండి ఉత్తమ సేవ, మంచిసాహసం ప్రదర్శించిన 16 ఏళ్లలోపు ఇద్దరు పిల్లలకు బహుమతులు ఏర్పాటు చేస్తున్నాం.

ఈ రజత పతకములు, పుష్పాకారంతో వుండి వారిపేర బహుమతి పొందిన వారి పేరు పొక్కి వుంటుంది. దీనిని ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ జన్మదినమయిన నవంబరు 14 నేడిన బహూకరిస్తారు. ఈ బహుమతులుపొందిన బాలలకు రిపబ్లిక్ దినోత్సవాలలో బాల దళాలకు నాయకత్వం వహించే అర్హత లభిస్తుంది.

హత్యగా పరిణమించిన దొంగ ఆస్తిపంపిణీ

కరీంనగరంజిల్లాలో అఘాయిత్యం

హైదరాబాదు, ఏప్రిల్ 24: కరీంనగరం జిల్లా రాచేపల్లి గ్రామంలో కిందటి ఆదివారం ఏడుగురు దుండగీండ్ర మధ్య దోచుకున్నఆస్తి పంపిణీ సందర్భంలో వచ్చినతగాదా వారిలో ఒకరి హత్యగా పరిణమించిన సంగతి ఇవాళ ఇక్కడికి తెలియవచ్చింది.

ఈ దుండగీండ్రు మరాట్వాడా ప్రాంతంలోని నాందెడ్ జిల్లాకు చెందినవారట. గత శుక్రవారంరాత్రి తుపాకులూ తిరిగిరి ఆయుధాలతో రాచేపల్లి గ్రామంపై ఈ దుండగీండ్రు దాడిచేశారట. ఒక ఇంటిపై పడి దాదాపు రు. 2 వేలుచేసే బండి, బంగారు వగలను దోచుకున్నారట.

దోచుకవెళ్ళిన నగనాణ్యాల పంపిణీలో తనకు ఎక్కువ వాటారావాలని ఆ ఏడు గురు దుండగీండ్రలో ఒకడు పట్టుపట్టాడట. దానిమీద తగాదా దెబ్బలాట జరిగినవి, అతనిని మిగతా దుండగీండ్రు చంపేశారట. అతని శవం గ్రామశివార్లలో ఆ మర్నాడు పోలీసులకు దొరికింది. దుండగీండ్రలో ఒకడిని సోమవారం పోలీసులు అరెస్టు చేశారు. మిగతా అయిదుగురూ పరారీలో ఉన్నారు. పోలీసులు దర్యాప్తు చెస్తున్నారు.

వేచి చూడండి!
మద్రాసు: శ్రీ కృష్ణాలో మరియు ఆంధ్రప్రదేశమంతటా
ఎ.వి.యం వారి
భూకైలాస్
తెలుగు
AVM
GHAO

భగవంతుడు భక్తుల హృదయాలలో
నివసిస్తాడనే సత్యాన్ని నిరూపించే
పావని పవిత్ర కథ
6 వ వారం
బసంత్ పిక్చర్స్ వారి శ్రీ రామభక్త
హనుమాన్
పౌరాణిక తెలుగు
దర్శకత్వము...బాబుభాయి మిస్త్రీ * మాటలు, పాటలు... శ్రీ శ్రీ
FLOODLIGHT

కంట్రోలు వస్తువుల సప్లయి దరఖాస్తులు

రు 1 స్టాంపుకూడా జతపరచాలి

హైదరాబాదు, ఏప్రిల్ 24: ఉక్కు సిమెంట్, బొగ్గు సప్లయి చేయించు వలసినదిగా పెట్టుకొనే దరఖాస్తులతోనూ ఈ వస్తువుల వాణిజ్యానుమతి ఇప్పించవలసినదిగా పెట్టుకొనే దరఖాస్తులతోనూ రు 1 స్టాంపును (వ్యాజ్యాలలో వాడేది) కూడా జతపరచాలని ప్రభుత్వం ప్రకటిస్తోంది. ఈ నెల మొదటి తేదీనుంచీ అమలులోకి వచ్చిన ఈ ఉత్తరువు తెలంగాణాకు కూడా వర్తిస్తుంది. పైన వివరించిన వస్తువులలో దేనికి అది విడివిడిగా దరఖాస్తులూ, స్టాంపు పంపించాలి. దరఖాస్తుతో పాటు అనుమతి పత్రాన్ని కూడా పంపించాలి. అనుమతి పత్రం నకలు జారీచేయవలసినదిగా కోరే దరఖాస్తులతో కూడా రు 1 స్టాంపును జతపరచాలి. రు 1 స్టాంపు జతపరచని దరఖాస్తులన్నింటినీ తోసివేస్తారు.

దక్షిణ రైల్వే

బొంబాయి, కొచ్చిన్ హార్బర్ టర్మినస్ మధ్య హాలీడే స్పెషల్ రైళ్ళు

వేసవిలో బొంబాయి, కొచ్చిన్ హార్బర్ టర్మినస్/మంగళూరు మధ్య పీడనల ప్రయాణీకుల రద్దీ తగ్గించుటకున్నూ, బొంబాయి - మద్రాసు మెయిలు, ఎక్స్‌ప్రెస్ రైళ్ళ యందును, మద్రాసు - మంగుళూరు మెయిలు, మద్రాసు - కొచ్చిన్ ఎక్స్‌ప్రెస్ రైళ్ళయందును జనసమ్మర్దము తగ్గించుటకొఱకున్నూ, ఒకటవ, మూడవ తరగతి వసతులతో హాలీడే స్పెషల్ రైళ్ళు యినుపై పుల వారమున కొక పర్యాయము బొంబాయి కొచ్చిన్ హార్బరు టర్మినస్ మధ్య యీ క్రింది తేదీలలో ఆయా వేళలకు ప్రయాణమగును. ఈ హాలీడే స్పెషల్ రైళ్ళు నెం. 13, 14 బొంబాయి - మద్రాసుజనతా ఎక్స్‌ప్రెస్ రైళ్ళు ప్రస్తుతము యెచ్చటెచ్చట బొంబాయి - అరక్కోణం లైనులో ఆగుచున్నవో ఆ సేమను లన్నింటిలోను, అరక్కోణం - కొచ్చిన్ హార్బర్ టర్మినస్ సెక్షన్‌లో యీ క్రింద తెలిపిన సేమనులలోను ఆగును.

ఎ. రైళ్లు ప్రయాణముచేయు తేదీలు :

శుక్రవారములలో బొంబాయి నుండి కొచ్చిన్ హార్బర్ టర్మినస్‌కు		సోమవారములలో కొచ్చిన్ హార్బర్ టర్మినస్ నుండి బొంబాయికి	
స్పెషల్ నెం:		స్పెషల్ నెం:	
BC 1	25-4-58	CB 2	28-4-58
BC 3	2-5-58	CB 4	5-5-58
BC 5	9-5-58	CB 6	12-5-58
BC 7	16-5-58	CB 8	19-5-58
BC 9	23-5-58	CB 10	26-5-58

బి. ప్రయాణపు వేళలు :

బొంబాయి వి. టి. నుండి కొచ్చిన్ హార్బర్ టర్మినస్‌కు				కొచ్చిన్ హార్బరు టర్మినస్ నుండి బొంబాయి వి. టి. కి			
క్రిందికి		స్టేషనులు		పైకి			
గం॥	నిం॥			గం॥	నిం॥		
10-30	పోక	బొంబాయి వి. టి.	రాక	20-00			
01-40	రాక	రాయచూరు	పోక	04-10			
02-00	పోక	,,	రాక	03-50			
14-40	రాక	అరక్కోణం	పోక	14.42			
15-15	పోక	అరక్కోణం	రాక	14-17			
17-00	రాక	కాట్పాడి	పోక	12-41			
17-18	పోక	,,	రాక	12.31			
19-05	రాక	జాలార్పేట	పోక	10-58			
19-25	పోక	,,	రాక	10-38			
22-11	రాక	సేలం	పోక	07-34			
22-21	పోక	,,	రాక	07-24			
00-18	రాక	ఈరోడ్	పోక	06-09			
00-38	పోక	,,	రాక	05-49			
02-50	రాక	కోయంబత్తూరు	పోక	03 03			
03-05	పోక	,,	రాక	02.38			
03-20	రాక	పొదనూరు	పోక	02.23			
03-22	పోక	,,	రాక	02-20			
04-41	రాక	ఒలవకోట	పోక	00.55			
04-51	పోక	,,	రాక	00.45			
05-50	రాక	షోరనూరు	పోక	23 45			
06.20	పోక	,,	రాక	23-22			
07.04	రాక	తిరుచ్చి	పోక	22 25			
07-14	పోక	,,	రాక	22-15			
08-39	రాక	ఆళ్వే	పోక	21-00			
08.54	పోక	,,	రాక	20-50			
09-30	రాక	ఎర్నాకులం జంక్షన్	పోక	20.25			
09.40	పోక	,,	రాక	20-14			
10-00	రాక	కొచ్చిన్ హార్బర్ టర్మినస్	పోక	20.00			

సి. సెక్షనల్, మరియు సరాసరి కాలేజి సర్వీసులు

పై హాలీడే స్పెషల్ రైళ్ళకు యీ క్రింది సరాసరి కాలేజీలు, సెక్షనల్ కాలేజీలు తగిలించబడి, క్రింద తెలిపిన వేళల ప్రకారం నడుచును.

నడుపు నెం.	పోక స్టేషన్	వేళ	రాక స్టేషన్	వేళ	జంటింపబడు రైళ్ళు	క్యారేజి తరగతి	నడచు దినములు
1.	బొంబాయి వి. టి.	10-30	మద్రాసు సెంట్రల్	18-25	హాలీడే స్పెషల్ బొంబాయి-అరక్కోణం, అటనుండి నెం. 92 రాయచూరు-మద్రాసు ప్యాసింజరు ద్వారా	ఒక III వ తరగతి కోచ్, ఒక I, III తరగతులు కలిసిన కోచ్	శుక్రవారములు
2.	మద్రాసు సెంట్రల్	11-50	బాంబే వి. టి.	20-00	నెం. 23. మద్రాసు-రేంగుంటూరు ఎక్స్‌ప్రెస్ ద్వారా మద్రాసు సెంట్రల్ నుండి అరక్కోణం అటనుండి హాలీడే స్పెషల్ ద్వారా	ఒక III వ తరగతి కోచ్, ఒక I, III తరగతులు కలిసిన కోచ్	మంగళవారములలో
3.	పూనా	14-45	మద్రాసు సెంట్రల్	18-25	బొంబాయి నుండి అరక్కోణం వరకు హాలీడే స్పెషల్, అట నుండి నెం. 92, రాయచూరు మద్రాసు ప్యాసింజరు	ఒక III వ తరగతి కోచ్,	శుక్రవారములలో
4.	మద్రాసు సెంట్రల్	11-50	పూనా	15-25	నెం. 23 మద్రాసు-రేంగుంటూరు ఎక్స్‌ప్రెస్-మద్రాసు సెంట్రల్ నుండి అరక్కోణం వరకు అట నుండి హాలీడే స్పెషల్	ఒక III వ తరగతి పెట్టె	మంగళవారములలో
5.	బొంబాయి వి. టి.	10-30	ఒలవకోట	04-41	హాలీడే స్పెషల్	ఒక III వ తరగతి కోచ్	శుక్రవారములలో
6.	ఒలవకోట	00-55	బాంబే వి. టి.	20.00	హాలీడే స్పెషల్-	ఒక III వ తరగతి కోచ్	మంగళవారములలో
7.	బొంబాయి వి. టి.	10-30	కాలికట్	09-07	హాలీడే స్పెషల్- బాంబే నుండి పోరనూరు	ఒక III వ తరగతి కోచ్,	శుక్రవారములలో
8.	కాలికట్	17-25	బాంబే వి. టి.	20-00	నెం. 56 కన్నూరు-జాలార్పేట ప్యాసింజరు [illegible] పోర నూరు వరకు అటు పైన హాలీడే స్పెషల్‌తో	ఒక III వ తరగతి కోచ్,	సోమవారములలో
9.	బాంబే వి. టి.	10-30	మంగళూరు	18-00	హాలీడే స్పెషల్- బాంబే నుండి పోరనూరు వరకున్ను అటు పైన నెం. 1 మద్రాసు-మంగుళూరు మెయిలు	ఒక III వ తరగతి కోచ్,	శుక్రవారములలో
10.	మంగళూరు	8-30	బొంబై వి.టి.	20-00	నెం. 2 మంగళూరు-మద్రాస్ మెయిల్ మంగళూరు నుండి పోరనూరు వరకు	ఒక III వ తరగతి కోచ్	సోమవారములలో

డి. ఛార్జీలు రిజర్వేషన్ వసతులు

క్రింది తెలిపిన ప్రాంతములలో తప్ప, హాలీడే స్పెషల్ ప్రయాణములకు ఎక్స్‌ప్రెస్ ఛార్జీలు వసూలు చేయబడును.

బొంబాయినుండి మద్రాసుకు, పూనా నుండి మద్రాసుకు త్రూ కోచీలలో	అరక్కోణంనుండి మద్రాసు సెంట్రల్ వరకు మాత్రము సాధారణ ఛార్జీలు వసూలు చేయబడును.
బొంబాయినుండి కాలికట్‌కు కాలికట్ నుండిబొంబాయికి త్రూ కోచీలలో	ఈ సెక్షన్‌లో ప్రయాణీకులు నెం. 55, 56 ప్యాసింజర్లలో ప్రయాణము చేసినచో, పోరనూరు నుండి కాలికట్ వరకు మాత్రము సాధారణ ఛార్జీలు వసూలు చేయబడును.

కొద్ది మూడవ తరగతి సీట్లు మాత్రము టర్మినల్ స్టేషనులలో ప్రయాణము తేదీకి యేడు దినములకు ముందుగానే 0.25 వ॥పై॥ చెల్లించి రిజర్వు చేసికొనవచ్చును.

టర్మినల్ స్టేషనుల స్టేషన్-మాస్టర్లవడిగి, హాలీడే స్పెషల్ రైళ్లలోను, సరాసరి లేక సెక్షనల్ కోచీలలోను, రిజర్వేషన్ వసతి విషయమైన వివరములు తెలిసికొనవచ్చును.

బొంబాయి మరియు మడమటి కోస్తా స్టేషనులమధ్య ప్రయాణము చేయదలచు ప్రయాణీకులున్నూ, హజ్ యాత్రీకులున్నూ యీ హాలీడే స్పెషల్ రైళ్లను పూర్తిగా ఉపయోగించుకొని, ఇతర రైళ్లలోని అవసరమైన రద్దీ తగ్గింపుకు సహకరించ గోరబడుచున్నారు.

చీఫ్ ఆపరేటింగు సూపరింటెండెంటు.

రాష్ట్ర వార్తలు

విజయవాడ

పట్టణ కాపు సమాజం వారుగల వార్షికోత్సవం ఇటీవల దక్షిణ రైల్వే డివిజనల్ మేనేజరు శ్రీ ఎం. ఎస్. మూర్తి అధ్యక్షతను జరిగింది. సంఘ అధ్యక్షుడు శ్రీ సి. ఆర్. నాయర్ సభికులకు స్వాగతం చెప్పారు. శ్రీ కె. నారాయణ సంఘ సమాజ కార్యక్రమాలను వివరించారు. సమాజ కార్యాలయంలో సమాచార పత్రికాగారాన్ని ఏర్పాటుచేసి కొత్తగా వచ్చేవారికి తోడ్పడాలని సభాధ్యక్షుడు పలికి చెప్పారు. "కేరళ" ప్రత్యేక సంచికను ఆయన ఆవిష్కరించారు.

విశాఖపట్నం

శ్రీ అంబేద్కర్ జన్మదినోత్సవం ఇటీవల శ్రీ రామానుజదాసు అధ్యక్షతన జరిగింది. శ్రీ నారాయణస్వామి సభను ప్రారంభించారు. శ్రీయుతులు పి. పతిపతి, ఎం. రామకృష్ణరావు, కె. పి. రాజు, పి. అర్జున్న, సీహెచ్. సూర్యనారాయణ ప్రసంగించారు. శ్రీ కె. వి. వెంకన్న వందనసమర్పించారు. ఎ. వి. ఎస్. కళాశాల ఆవరణలో అంబేద్కర్ చిత్రపటాన్ని శ్రీ పి. అర్జున్న ఆవిష్కరించారు.

కాకినాడ

కరప గ్రామంలో 12 తేదీన మారి జనులకు ఆలయప్రవేశం లభించింది. శ్రీ కొమందూరి శేషగోపం నాయకత్వం వహించారు. శ్రీ కలదిండి అప్పారావు సభికు అధ్యక్షత వహించారు.

ఈడుపుగల్లు

ఉన్నతపాఠశాల ఉపాధ్యాయ సంఘంవారు ఇటీవల శ్రీ పువ్వాడ శేషగిరిరావును నూతన ప్రిన్సిపల్ సన్మానించారు. శ్రీ శేషగిరి రావు తమ రచనలు వినిపించారు. శ్రీ రాయసం సుబ్బారావు వందన మర్పించారు.

ఏలేశ్వరం

పంచాయతీ ఎగ్జిక్యూటివ్ అధికారి శ్రీ దూలం సమ్రాట్‌లనువారి సిబ్బందిని, పౌరులు అభినందించేందుకు సభ చేశారు. శ్రీ ఏమారి సూర్యనారాయణమూర్తి అధ్యక్షత వహించారు. శ్రీ పరశు నరసింహారావు ప్రారంభించారు. శ్రీ హెచ్. ఆర్. హిత్తాప్, శ్రీ వెంకటరత్నం, గణపతిరాజు సీతారామచంద్రరాజు, మనవాది నారాయణస్వామి, ఇజవగిరి రామయ్య గారలు మాట్లాడుతూ పన్నులు సూటికి నూరు పాళ్లు వసూలు చేయగలిగిన సిబ్బందిని ప్రశంసించారు. శ్రీ ఇజవగిరి రామయ్య వందన మర్పించారు.

బనగానపల్లె

మేజస్ట్రేటు శ్రీ అంజనీకుమార్ బదిలీ అయిన సందర్భంలో శ్రీ సుశీలకుమార్ అధ్యక్షతన విడ్కోలుసభ జరిగింది. శ్రీ నాగమ లక్ష్మీరెడ్డి, శ్రీ అక్బరు హుసేన్, ప్రసంగించారు.

పత్తికొండ

తహశీలుదారు శ్రీ నారాయణప్ప నందికొట్టూరుకు బదలీఅయిన సందర్భంలో శ్రీ ఆర్. ఆదియ్య పట్టణ కాంగ్రెసు తరఫున సత్కారం చేశారు. శ్రీ పాల్, శ్రీ ఎ. వెంకటేశ్వరరావు, శ్రీ ఎం. రామసుబ్బయ్య ప్రసంగించారు.

భీమవరం

పురమందిర వార్షికోత్సవం ఇటీవల కళాశాల ప్రధానాధ్యాపకుడు శ్రీ ఇ. ఇక్ష్వాకురావు అధ్యక్షతన జరిగింది. జిల్లా పంచాయతీ అధికారి శ్రీ డి. ఎస్. వెంకటపతిరాజు పతాకాన్ని ఎగురవేశారు. శ్రీయుతులు వి. వి. సోమరాజు, కె. నాగభూషణం గారల చిత్రపటాలను శ్రీ పి. వి. నరసింహరాజు ఆవిష్కరించారు. స్వామి త్రియుతురానంద సంఘజీవనాన్ని గూర్చి ప్రసంగించారు. శ్రీయుతులు వి. వి. శేషావతారం, టి. వి. సుబ్బారావు వందన సమర్పణ చేశారు.

పి. ఎస్. ఎం. బాలికోన్నత పాఠశాల విద్యార్థినుల తల్లిదండ్రుల ఉత్సవం ఇటీవల పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ కె. నాగభూషణం అధ్యక్షతను జరిగింది. శ్రీ కె. రామకృష్ణం అధ్యక్షతన ఉత్సవాన్ని ప్రారంభించారు. ప్రధానోపాధ్యాయురాలు కుమారి జోషి కృపాబాయ్ వార్షిక నివేదిక సమర్పించారు. శ్రీయుతులు బి. బంగారురాజు, ఎం. రామనాథం, ఎస్. సుబ్బేశ్వరరావు, ఎస్. డానియల్, పి. జోగయ్య ఉపన్యసించారు. విద్యార్థినులు వినోదకార్యక్రమాలను నిర్వహించారు. శ్రీమతి ద్రోణంరాజు లక్ష్మీబాయమ్మ బహుమతులు పంచిపెట్టారు. శ్రీయుతులు యు. అచ్యుతరామరాజు, కె. నాగభూషణం, ఎం. నాగేశ్వరరావు ప్రభృతులు బహుమతులకు కావలసిన డబ్బును విరాళంగా ఇచ్చారు.

తాలూకా నాన్-గజెటెడ్ ఉద్యోగుల సంఘ సమావేశం ఇటీవల డా॥ కె. చెల్లారావు అధ్యక్షతను జరిగింది. నూతన కార్యవర్గానికి దిగువ సభ్యులు ఎన్నికయ్యారు: అధ్యక్షుడు-శ్రీ వి. అప్పారావు, ఉపాధ్యక్షుడు-శ్రీ ఎ. సత్యనారాయణరాజు, కార్యదర్శి-శ్రీ మహమ్మద్ మహబూబ్ అలీ ఖాన్, సంయుక్త కార్యదర్శి-శ్రీ ఎన్. వెంకటేశ్వరరావు, కోశాధికారి-శ్రీ ఎం. సూర్యనారాయణ, మరో 16 మంది కార్యవర్గ సభ్యులు.

బందరు

ఆంధ్రా సెంటిఫిక్ కంపెనీ మందిరంలో ఎటణ రోటరీక్లబ్బు ఆధ్వర్యాన ఇటీవల సభజరిగింది. ఆంధ్రా బ్యాంకు జనరల్ మేనేజరు శ్రీ ఎస్. ఎస్. శర్మ "బ్యాంకు వ్యాపారాన్ని" గూర్చి ప్రసంగించారు. సభకు క్లబ్బు అధ్యక్షుడు శ్రీ ఎం. శేషాచలం అధ్యక్షత వహించారు. శ్రీ ఆర్. డి. ఎల్. నరసింహమూర్తి కూడా ప్రసంగించారు. శ్రీ కె. సుందర రామయ్య వందనసమర్పణం చేశారు.

పటణ రోటరీక్లబ్ సభ్యులు ఇటీవల సమావేశమై నూతన సంవత్సరానికి దిగువ కార్యవర్గాన్ని యెన్నుకున్నారు: అధ్యక్షుడు-శ్రీ వి. వెంకటబలం, ఉపాధ్యక్షుడు-శ్రీ జె. లక్ష్మీపతి, కార్యదర్శి-శ్రీ పి. రాధాకృష్ణ, సహాయ కార్యదర్శి-శ్రీ డి. సంగమేశ్వరరావు, కోశాధికారి-శ్రీ పి. నారాయణరాజు, కార్యవర్గ సభ్యులు-శ్రీయులు డి. విశ్వేశ్వరరావు, ఎస్. శ్రీధరం.

అకోరిహిల్ అగ్నిప్రమాదం

పండెండుగురి ఆహుతి: పదిలక్షల ఆస్తినష్టం

అల్లూరూర్, ఏప్రిల్ 23: మిరాల్లూరు పట్టు 8 మైళ్లలో వున్న అకోరిహిల్ గ్రామంలో నిన్న సంభవించిన దారుణమైన అగ్నిప్రమాదంలో దాదాపు డెబ్బయి మంది అమాయకులు అయినట్లు పదిలక్షల రూపాయల విలువగల ఆస్తిసంపత్తైనటు ఒక్కడికి అందిన సమాచారం బట్టి తెలుస్తోంది.

ఈ అగ్నిప్రమాదంలో నాలుగు వందలకు పైగా ఇళ్లు దగ్ధమై మూడూ మూడు వేలమంది నిరాశ్రయులైపోయినట్లు నివేదిక తెలుపుతోంది. ఊళ్లో అగ్నిదేవుడు విరవిహారం చేస్తూవుంటే స్త్రీలు పిల్లలు పొలాల్లో ఆశ్రయం తీసుకున్నారు. మిరాల్లూర్ జిల్లా మాజిస్ట్రేటు, తక్షణం సహాయ కార్యక్రమం ప్రారంభించారు. అల్లూరూరు, వారణాసి నుండి అగ్నిమాపక దళాలను పిలిపించారు.

ముందాపై మోసం నేరం

మే 1 న విచారణ

లఖ్నో, ఏప్రిల్ 22: బ్రిటిష్ ఇండియా కార్పొరేషన్ లిమిటెడ్ అధ్యక్షుడు శ్రీ హరిదాస్ ముంద్రా ఇవాళ అదనపు జిల్లా మాజిస్ట్రేటు శ్రీ మహరాజ్ సింగ్‌కు కోర్టుగారు 50 వేల విలువగల రెండు హామీలు, లక్ష రూపాయలకు వ్యక్తిగత బాండు ఇచ్చారు. కార్పొరేషన్ మే నేజింగ్ డైరెక్టరు శ్రీ క్రిస్టీఫిర్యాదులో మే 7 తేదీన హాజరవుతానని చెప్పి ఈహామీలు ఇవ్వవలసి వచ్చింది.

శ్రీ ముంద్రా ఫిబ్రవరి 18 న ఢిల్లీలో అరెస్టు అయి జామీనుమీద విడుదలైనారు. న్యూఢిల్లీ కేంద్ర పరిశోధనా సంస్థ భారతి శిక్షాస్మృతి 420, 471 శిక్షణల క్రింద (మోసం, ఫోరరీకి సంబంధించిన శిక్షణలు) నేరారోపణ చేశారు.

అస్సాంలో నూనెశుద్ధి కేంద్రం ఏర్పాటు

రుమేనియా సహకార స్వీకరణకు సంసిద్ధత

న్యూఢిల్లీ, ఏప్రియల్ 23:—అస్సాం రాష్ట్రంలో గౌహతి వద్ద నూనెశుద్ధికేంద్రం ఏర్పాటుకు రుమేనియా ప్రభుత్వం ఇవామన్న సహకారాన్ని పొందటానికి భారత ప్రభుత్వం నిశ్చయించినట్లు రాజ్యసభలో ఇవ్వాళ గనులు, నూనెమంత్రి శ్రీ కె. డి. మాలవీయా తెలియజేశారు.

శ్రీమతి యశోధరారెడ్డి ప్రశ్నకు సమాధానం ఇస్తూ శుద్ధికేంద్రం ఏర్పాటుకు సంబంధించిన వివరాలు చరణులు సూక్ష్మ పరిశీలనకు లోబడి రుమేనియా ప్రభుత్వ వాగ్దానమును అంగీకరించినట్లు మంత్రి చెప్పారు.

రైలు ప్రయాణీకులద్వారా ఆదాయం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23: 1956-57 వ సంవత్సరంలో సుమారు 188 కోట్ల 20 లక్షలమంది ప్రయాణీకులు రైలు బళ్లలో ప్రయాణంచేశారు. వారివల్ల రైల్వేలకు వచ్చినలాభాయం, రైల్వేల మొత్తం ఆదాయంలో మూడోవంతు మాత్రమే.

రైల్వేలకు ఒక ప్రయాణీకుని ఒక మైలుదూరం రైళ్ళలో తీసుకువెళ్ళడం ద్వారా సగటున 0.84 పైసల ఆదాయం అయితే, అదేదూరం ఒకటన్ను సరుకులను చేరవేయడంద్వారా రైల్వేలకు సగటున 11.3 పైసల ఆదాయం వస్తుంది.

జడ్జీలనియామకంపై పంత్ వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23: ఒక హైకోర్టులో న్యాయవాదివృత్తిచేసుకుంటున్న అడ్వొకేటును, మరొక హైకోర్టులో జడ్జీగా నియమించటం రాజ్యాంగ విరుద్ధం కాదని దేశీయాంగమంత్రి పండిత గోవిందవల్లభపంత్ రాజ్యసభలో చెప్పారు.

హైకోర్టు జడ్జీలుగా పనివారి జాబితాను తయారుచేసే విషయం ప్రభుత్వం పరిశీలనలో ఉన్నదని యింతకు ముందు దేశీయాంగ వ్యవహారాలశాఖ ఉపమంత్రి శ్రీమతి వయొలెట్ ఆల్వా తెలిపారు. అయితే యీ అంశంపై తుది నిర్ణయం ఎప్పుడు జరిగేదీ యిప్పుడే చెప్పటం కష్టమని వీరన్నారు.

రాష్ట్రాలతో సంప్రదించిన అంశాన్ని పరిశీలిస్తున్నామనీ, యీ విషయమై వారితో ఉత్తరప్రత్యుత్తరాలు జరుగుతున్నాయనీ శ్రీమతి ఆల్వా తెలిపారు.

ఛత్రపతి శివాజీ 331వ జయంతి

బొంబాయి, ఏప్రిల్ 22: శ్రీ శివాజీ భారతీయులకుబోధించిన మహత్తరగుణపాఠం దేశ ఐక్యతకు కృషిచేయాలన్నదేనని ఛత్రపతి శివాజీ మహరాజ్ 331వ జయంతి ఉత్సవాలలో బొంబాయి గవర్నర్ శ్రీ శ్రీ ప్రకాశ చెప్పారు. ఈ గుణపాఠం యీతరం వారు, ముందుతరాల వారు ఎన్నటికీ విస్మరించరానిదని శ్రీ శ్రీ ప్రకాశ అన్నారు.

రక్షణ సామగ్రులలో స్వయంపోషకత్వం

శ్రీ కృష్ణమేనన్ విజ్ఞప్తి

బెంగుళూరు, ఏప్రిల్ 22: రక్షణ సామగ్రుల విషయంలో స్వయంపోషకత్వాన్ని సాధించేందుకు, వైమానికుల పద్ధనుంచి, ఎయిర్ మార్షల్ వరకూ, ప్రతిఒక్కరూ మారాలను అన్వేషించవలసి ఉన్నదని జరిపు ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా, యీ విషయానికి అత్యంత ప్రాధాన్య మివ్వాలనీ, రక్షణ మంత్రి శ్రీ కృష్ణమేనన్, భారతి వైమానిక దళ శిక్షణ కళాశాలలో వైమానికులను నుద్దేశించి ప్రసంగిస్తూ ఉద్బోధించారు.

ఈ సమావేశానికి వెయ్యిమందికి పైగా వైమానికులు, వైమానిక దళోద్యోగులు, హాజరైనారు.

ఈ ఉదయమే శ్రీ కృష్ణమేనన్ యిక్కడికి వచ్చారు. రక్షణ మంత్రిత్వశాఖ కార్యదర్శి, శ్రీ ఓ. పుల్లారెడ్డి ఆయన వెంట వున్నారు. ఈ ఉదయం ఆయన భారత వైమానిక దళ గ్రౌండు శిక్షణ పాఠశాలను, జలహాలీలో నిసాంకేతిక శిక్షణ కళాశాలనూ సందర్శించారు. సాయంత్రం ఆయన భారత ఎలక్ట్రానిక్స్ లిమిటెడు సంస్థను, పౌరవిమానకాళీభృద్ధి సంస్థనూ పరిశోధనా అభివృద్ధి విభాగాన్ని సందర్శించారు.

బెంగుళూరు తెలుగు సాహితీ సమితి కార్యవర్గం

బెంగుళూరు, ఏప్రిల్ 22: తెలుగు సాహితీ సమితి వార్షిక సర్వసభ్య సమావేశం శ్రీ వి. టి. కుమార్ అధ్యక్షతను జరిగినది. ఈ క్రింది కార్యనిర్వాహక వర్గం ఎన్నుకున్నారు. అధ్యక్షులు-శ్రీ కె. వై. పిళ్ళయ్య, ఉపాధ్యక్షులు-శ్రీ వైనాగేశకర్మ, శ్రీ ఎల్. కృష్ణమూర్తి, కార్యదర్శులు-శ్రీ వి. వి. కృష్ణయ్య, శ్రీ కె. యస్. జానకిరామయ్య, కోశాధికారి-శ్రీ జి. సంజీవయ్య, సభ్యులు-శ్రీయుతులు హెచ్. వరదరాజు, కె. వి. లోకయ్య, యస్. యల్. పోమశేఖరయ్య, యస్. కృష్ణమూర్తి, ఎ. జె. రావు, టి. హెచ్. కృష్ణమూర్తి, డి. వెంకటపతిరావు, శ్రీమతి ఆ. పరస్వతమ్మ.

శిస్తుతగ్గింపుకు రైతులవిజ్ఞప్తి

రాజమండ్రి, ఏప్రిల్ 21: ప్రక్కిలంక రైతుల మహాసభ శ్రీ ముత్తంగి జగ్గారావు అధ్యక్షతను జరిగినది. సీతానగరం, ములకల్లంక శిస్తులు కనీసరేటుకు తగ్గించవలసినదిగను, ఇసుక మేటలు, వదిలిపాటిక లంకలకు, శిస్తుమాఫీ చేయవలసినదనీ, లంకభూములు, రాజమండ్రి ఎక్సైజు రెండజీ మూర్వలసినదనీ, రాజమండ్రి, రాజమండ్రి తాలూకాకు చెర్వవలసినదనీ ప్రభుత్వమును కోరుతూ తీర్మానించారు.

అస్పృశ్యతా నిర్మూలన: గ్రామాలలో ప్రచారావశ్యకత

విశాఖపట్నం, ఏప్రిల్ 20: సంగుపాలెం కోడూరులో అస్పృశ్యతా నిర్మూలన ప్రచారసభ జరిగింది. శ్రీ విశాల్ ప్రసాద్ ప్రార్థనచేశారు. శ్రీ జాలాది సూర్యనారాయణ, శ్రీ గొల్లపూడి సుబ్బయ్యశాస్త్రి, ప్రచార కార్యకర్తలను పరిచయం చేశారు. శ్రీ ఉటుకూరి నరసింహారావు ఉపన్యసిస్తూ గ్రామాలలో అంటరానితనం నిర్మూలనా పద్ధతి వివరించారు. శ్రీ కె. మురహరిరావు, శ్రీ జి. జగన్మోహనరావు, కుటీర పరిశ్రమల ప్రాముఖ్యం తెలిపారు. శ్రీ చెరుకువాడ వెంకట నరసింహం ప్రసంగిస్తూ సర్వోదయ రాజ్యసాధనకు ఆహార సమస్య ధూపసమస్య, పరిష్కారం ముఖ్యమన్నారు.

విశాఖపట్నంలో కూడా బహిరంగ సభ జరిగింది. శ్రీ నరసింహారావు ప్రభృతులుపన్య సించారు శ్రీ తుమ్మల బసవయ్య వందన మర్పించారు.

పేదపిల్లలకు పాల కేంద్రంఏర్పాటు

కర్నూలు, ఏప్రిల్ 22: పట్టణ మహిళా కాంగ్రెసు సంఘం శ్రీమతి రామానుజమ్మ నాయుడు అధ్యక్షతను సమావేశమై మహిళా కాంగ్రెసు తరఫున వారానికి ఒకసారి పేదపిల్లలకు పాలు సరఫరాచేయాలని నిశ్చయించారు. మంచినీటి సౌకర్యం గురించి ముఖ్యమంత్రికి, స్వపరిపాలనామంత్రికి విన్నవించేందుకు ఒక ప్రతినిధివర్గం ఎన్నుకున్నారు.

మే 22 న జపాన్‌లో ఎన్నికలు

టోక్యో, ఏప్రిల్ 22: మేనెల 22 వ తేదీన పార్లమెంటు ఎన్నికలు జరపాలని జపాన్ ప్రభుత్వం నిశ్చయించింది. ఈనెల 25వ ప్రస్తుత ప్రజాప్రతినిధులు సభను రద్దుచేశారు.

మార్క్విలస్, ఐసెన్ హోవర్ చర్చలు

వాషింగ్టన్, ఏప్రిల్ 22: శ్రీ హెరాల్డ్ మాక్మిలన్, అధ్యక్షుడు శ్రీ ఐసెన్‌హోవర్ గార్లు 9, 10 తేదీలలో వైట్ హౌస్‌లో, సంప్రదింపులు జరుపుతారని అధ్యక్షుని భవనం నుంచి 25 ప్రకటన జరిగింది. పిరు ప్రపంచ సమస్యలను చర్చిస్తారు.

ఆకాశవాణి

శనివారం, ఏప్రిల్ 26

హైదరాబాద్ (416.4 మీటర్లు)

ఉ॥ 5-50 సుప్రభాత్, 7 తె. వా. 7-15 జె. సుబ్బరాజు 7-45 8. వా. 8 ఆంగ్ల వా; 8-15 హిందీ వా; 8-30 కర్ణాటక సంగీత పాఠం 8-45 సుగమ్ సంగీత్.

మ॥ 12-30 చిత్రి జగత్, 12-50 మ. వా; 1 వనితావాణి (విజయవాడ నుంచి రిలే) 1-30 చిత్రసీమ, 1-50 తె. వా. 2 సుగమ సంగీత 2.10 ఉ, వా; 2-20 సుగమ సంగీత, 2-30 వాతావరణ సూచన.

సా॥ 4. బాలానందం, 4-30 ప్రసార సమా పి. 6 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామసీమ 7. తె. వా; 7-15 గ్రామసీమ, 7-30 పుస్తక సమీక్ష (విజయవాడ నుంచిరిలే) 7-45 విరామ కార్యక్రమం 8. ఆంధ్ర ప్రదేశ్‌లో అభివృద్ధి పథకాలు: చర్చ (ఆంగ్లం) 8-15 సంస్కృతి కార్యక్రమం, 8-30 ఆకాశవాణి వార్తా సమీక్ష (ఆంగ్లం) 8-40 విరామసంగీతం 8-45 గీతావళి, 9 ఆంగ్ల వా, 9-15 ఉ. వా, 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమం (ఢిల్లీనుంచి రిలే) 11. వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ (357.1 మీటర్లు)

ఉ॥ 6-30 శుభోదయ 6-35 ప్రసార తరంగిణి 6-40 భక్తిరంజని 7 తె. వా. 7-15 శాస్త్రీయ సంగీత్ 7-45 సంగీత శిక్షణ 8 అం. వా. 8-15 హిం. వా.

మ॥ 1 వనితావాణి 1-30 శాస్త్రీయ గాత్ర సంగీతం 1-40 హిం. వా. 1-50 తె. వా. 2 బొమ్మరిల్లు.

సా॥ 6 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వా. 6-15 గ్రామస్థుల కార్యక్రమం 7 తె. వా. 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 పుస్తక సమీక్ష 7-45 ఫిల్మ్‌గీతాలు 7-50 వార్తాప్రదర్శిని 8 హైదరాబాదునుంచి రిలే 8-15 హిందీ నాటిక 8-30 ఆకాశవాణి వార్తాసమీక్ష (ఆంగ్లం) 8-40 సుగమ సంగీతం 9 అం. వా. 9-15 హాస్యవల్లరి 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమం (ఢిల్లీనుంచి రిలే) 11 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

మద్రాస్ (ఎ) (319.1 మీటర్లు)

ఉ॥ 6.50 స్వాగతం 6-55 కార్యక్రమ వివరణ (తమిళం) 7 తుదిప్పాడల్ గళ్ (తిరుచ్చినుంచి రిలే) 7.10 వాతావరణ సూచన (తమిళం) 7-15 తె. వా. 7-30 టి. ఎస్. పళ్ళికి 5.

మ॥ గీతమాలిక 1-30 గీతమంజరి 1-40 హిం. వా. 1-50 గీతమాలిక 2 తె. వా. 2-10 ఎ. సుబ్బయ్య వయొలిన్ 8 వాతావరణ సూచన.

సా॥ 5-30 సురుబమ్మాళ్ రామస్వామి 6-05 ప్రాంతీయ వార్తలు (తమిళం) 6-15 టి. ఎస్. పళ్ళికి 5 6-45 సురుబమ్మాళ్ రామస్వామి 7-15 తె. వా. 7.30 తమిళవాటిక (తిరుచ్చినుంచి రిలే) 8 విజయా విశ్వనాథన్ వీణ 8-30 ఎ. ఎస్. పంచాపకేశన్ 9.30 పాశ్చాత్య సంగీతం 10-30 ప్రసార సమాప్తి.

మద్రాస్ 5 (బి) (211.8, 41-82 మీటర్లు)

ఉ॥ 6-50 ఎవరె 7 తె. వా. 7-15 వాద్య సంగీతం 7-30 ఎవరె 8 అం. వా.

(211.8, 81.28 మీటర్లు)

మ॥ 1 పిల్లల కార్యక్రమం (ఆంగ్లం 1-30 అం. వా. 1-40 గీతమంజరి, 1-50 తె. వా. 2 వీణ 2-15 శరువర్ నిరప్పి.

(211.8, 49.80 మీటర్లు)

సా॥ 5-30 పాశ్చాత్య సంగీతం 5-50 స్థానిక ప్రకటనలు 6 అం. వా. 6-05 ప్రాంతీయవార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమం, 7 తె. వా. 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30

రైల్వే కార్ఖానాలో దొంగతనం

ఇద్దరి వ్యక్తుల అరెస్టు

హైదరాబాదు, ఏప్రిల్ 23: లాలాగూడాలోని కేంద్ర రైల్వే కార్ఖానాలోనుండి రాగి, ఇత్తడి పాత్రలు చోరీచేసిందన్నారు అనుమానంతో పోలీసులు రాజయ్య అనే బండివానిని, ఎల్లయ్య అనే మరొకనిని అరెస్టు చేశారు. వారివద్ద గ్రామం దగ్గర పూడ్చిపెట్టిన 11 బస్తాల రాగి ఇత్తడి చోరీలను పోలీసులు పట్టుకున్నారు. కార్ఖానాధికారులు ఈ చోరీలు పనికి రాధ్యమైన ఉద్యోగికరిని తాత్కాలికంగా ఉద్యోగంనుండి తొలగించారు. ఈ సందర్భంలో విధులను సక్రమంగా నెరవేర్చనందుకు రైల్వే రక్షణదళం అధికారులు ఒక సైనికుడిని శాశ్వతంగా మరొకరిని తాత్కాలికంగా తొలగించారు. ఇంకా దర్యాప్తు జరుగుతోంది.

హైదరాబాదు వార్తలు

హైదరాబాదు, ఏప్రిల్ 23 :— ప్రణాళికలు, అభివృద్ధి కార్యక్రమాలు పాయ డైరెక్టరు, నిర్మాణ ఉద్యోగిగా వుంటున్న శ్రీమతి రాజ్యలక్ష్మి, శ్రీ నందూరి నారాయణరావులను వారి ఉద్యోగాలతోసహా విడుదలయినప్పటి నుండి సమాచారశాఖ డైరెక్టరు క్రిందికి మార్చారు.

* * *

ఉస్మానియా విశ్వవిద్యాలయం చట్టమును సంస్కరించే బిల్లును పరిశీలించటానికి విశ్వవిద్యాలయం సెనెటు విశ్వవిద్యాలయ కళాశాల గ్రంథాలయం మందిరంవద్ద ఏప్రిల్ 30 తేదీ ఉదయం 11 గంటలకు సమావేశ మౌతుంది.

* * *

ఉస్మానియా విశ్వవిద్యాలయం ఉపాధ్యాయుల సంఘం సర్వసభ్య సమావేశం ఏప్రిల్ 26 తేదీ సాయంత్రం 5 గంటలకు హిమాయత్ నగరంలోని ఉర్దూమందిరంవద్ద జరుగుతుంది. ఉస్మానియా విశ్వవిద్యాలయం బిల్లుకు కార్యవర్గం సూచించిన సవరణలను పరిశీలిస్తారు.

* * *

పులివెందులతాలూకా అంబకపల్లి గ్రామంలో ఆదనపు పోలీసును ఉంచేందుకు వీలుగా కడపజిల్లా లింగాలపోలీసు స్టేషన్‌లో ఆదనంగా ఒక హెడ్ కానిస్టేబుల్, 6 గురు పోలీసుల నియామకాన్ని మంజూరుచేశారు.

* * *

స్థానిక పాలన, ప్రజారోగ్య ప్రధాన ఇంజనీరు శ్రీ మీర్జా మెహిద అలీ మరణించినందున తత్కాలం స్థానిక పాలన, ప్రజారోగ్యవిభాగమునధిపతిగా ప్రధాన ఇంజనీరు క్రింద వుంచాలని నిశ్చయించినట్లు ప్రభుత్వం ప్రకటించారు.

* * *

వర్షఋతువులో తెలంగాణా ప్రాంతంలోని ఆడవుల కూపులలో చెట్లను నరకకూడదనే నిషేధాన్ని తొలగిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వుత్తర్వు చేసింది. ఇందువలనకంట్రాక్టర్లకు ఋతువులతో నిమిత్తం లేకుండా పూర్తిగా పని చేయటానికి వీలు ఏర్పడటమేగాక ఆంధ్ర తెలంగాణాప్రాంతాలలో ఒక పద్ధతి ఏర్పడుతుంది.

బన్సీలాల్ నియోజకవర్గం నుంచి ఉప ఎన్నిక

హైదరాబాదు, ఏప్రిల్ 23: బన్సీలాల్ నియోజక వర్గంనుంచి సికిందరాబాదు నగరపాలక సంఘానికి జూన్ 10 వ తేదీ లేదా ఆ తేదీలోగా ఉప ఎన్నిక జరగాలని స్థానిక పరిపాలనా శాఖ ప్రకటన చేసింది. సికిందరాబాదు నగరపాలక సంఘంలోని కాంగ్రెసు సభ్యుడు శ్రీ గాజేపల్లి జగన్నాథం తన పదవికి రాజీనామా ఇచ్చినందున ఈ ఉపఎన్నిక జరగవలసి వచ్చింది. శ్రీజగన్నాథం రాజీనామాను నగరపాలక సంఘం అధ్యక్షుడు మార్చి 11 న అంగీకరించారు.

పుత్తూరు శిక్షణ శిబిరం

హైదరాబాదు, ఏప్రిల్ 23 : మదనాపు చేరువలోని పుత్తూరులో జరిగే సమాజసేవ, శిక్షణ శిబిరానికి హైదరాబాదు, సికింద్రాబాదు జంటనగరాలనుంచి వెళ్ళే సేవాదళ్ కాడెట్ కోర్ దళాలు మే 5 వ తేదీన ఇక్కడినుంచి బయలుదేరి వెళ్తాయి. 2,500 మంది బాలబాలికల కోసం పుత్తూరు శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నారు.

సేవాదళ్ కాడెట్ కోర్ ఆధ్రాశాఖ మూడవదళానికి చెందిన ఉద్యోగులూ కోరీలలో ఈ శిబిరానికి వెళ్ళదలచిన వారు అందుకు సంబంధించిన పరం జామాను ఉస్మానియా విశ్వవిద్యాలయంలో మే 8 వ తేదీన తీసుకోవాలి.

కర్నూలు సమాజవికాస కేంద్రం

హైదరాబాదు, ఏప్రిల్ 23: కర్నూలు పట్టణాన్ని కర్నూలు సమాజవికాస కేంద్రంలో పంటసేకర్పవలసిందిగా ప్రభుత్వం ఉత్తరువులు జారీచేసింది. ఇకనుంచీ కర్నూలు సమాజవికాస కేంద్రానికి కర్నూలే ప్రధాన కేంద్రంగా ఉంటుంది.

హైదరాబాదు, ఏప్రిల్ 27 : ఉర్దూ మజ్లిస్ అధ్వర్యాన హిమాయత్ నగర్‌లో ఉర్దూహాలులో ఈ నెల 27 న జరిగే సమావేశంలో "రష్యా ప్రామాణిక సాహిత్యం" అనే అంశంపై ఆచార్య క్రిపనినోవ్ ఒక వ్యాసం చదువుతారు.

ఉద్యోగం నుంచి విరమించిన ఉద్యోగులు

ఉద్యోగాలకు మళ్ళీ దరఖాస్తుచేసే వీలు

హైదరాబాదు, ఏప్రిల్ 23: నిబంధనల ప్రకారం ఉద్యోగం నుంచి విరమించవలసిన వయస్సు వచ్చినందున ఉద్యోగాల నుంచి తగ్గించిన ఉద్యోగులకు పూర్వ హైదరాబాదు ప్రభుత్వం అయిదు సంవత్సరాల మినహాయింపు సౌకర్యం మంజూరు చేసింది. అది ఒక సంవత్సరం మాత్రమే అమలులో ఉంటుంది. మార్చి 28 వ తేదినుంచి మళ్ళీ ఒక సంవత్సరం ఈ సౌకర్యం అమలులో ఉండేట్లు ప్రభుత్వం యిప్పుడు ఉత్తరువులు జారీచేసింది. పూర్వ హైదరాబాదు సైన్యంనుంచి తొలగించిన వుద్యోగులకు కూడా ఈ సౌకర్యం వర్తిస్తుంది. ఈ సౌకర్యం ప్రకారం, కొత్తగా ఏవైనా వుద్యోగాలలో ఖాళీలు వచ్చినప్పుడు ఆయా వుద్యోగ నియామకాలకు సంబంధించిన అధికారులకు ఈ ఉద్యోగులు దరఖాస్తులు పెట్టుకోవచ్చు.

ఇలువంటి ఉద్యోగిని మళ్ళీ ఉద్యోగంలో నియమించే సందర్భంలో లోగడ ఒకఉద్యోగంలో ఆ అభ్యర్థి పనిచేసినకాలాన్ని, అతని వయస్సు నుంచి మినహాయించి, మిగతా సంవత్సరాలను అతనివయస్సుగా పరిగణిస్తారు. ఇలా మినహాయించగా మిగిలేవయస్సు, నిబంధనల ప్రకారం ఉద్యోగంనుంచి విరమించవలసిన వయస్సుకంటే అయిదు సంవత్సరాలకు మించకపోతే ఆ అభ్యర్థికి వయస్సుయోగ్యత ఉన్నట్లు నిర్ణయిస్తారు.

ఈ సౌకర్యం ప్రకారం ఉద్యోగాలను పొందదలచే అభ్యర్థులు, లోగడ తాముపనిచేసిన ఉద్యోగవివరాల ధృవపత్రాలను దరఖాస్తులతో జతపరచి ప్రభుత్వానికి పంపించాలి.

కాంగ్రెసు గ్రంథాల ప్రచురణశాఖ

ఆంధ్రప్రదేశ్‌కు అధికారి ఏర్పాటు

హైదరాబాదు, ఏప్రిల్ 23 : అఖిల భారత కాంగ్రెసు తిరుపూర్ వెలువడే గ్రంథాల ప్రచార అధికారిగా భారతీయ జాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు ఆంధ్రప్రదేశ్ శాఖ ఉపాధ్యక్షుడు శ్రీ ఎమ్. ఎ. రషీద్‌ను అఖిల భారత కాంగ్రెసు నియమించింది. కాంగ్రెసు గ్రంథాల ప్రచారానికి జిల్లాలలో ప్రతినిధులను ఆయన నియమిస్తారు. కాంగ్రెసు సిద్ధాంతాలూ, కార్యక్రమాలను తెలుసుకోదలచేవారు శ్రీ రషీద్ వద్దనుంచి అవసరమైన గ్రంథాలను తెప్పించుకోవచ్చు.

శ్రీ వెంకటకృష్ణయ్యర్ ఉద్యోగ వ్యవధి

మరొక సంవత్సరం పొడిగింపు

హైదరాబాదు, ఏప్రిల్ 23: ప్రత్యేక ప్రధాన ఇంజనీరుగా శ్రీఎల్. వెంకటకృష్ణయ్యర్ ఉద్యోగవ్యవధి 1957 నవంబరు 20 తేదీతో పూర్తిగాక ఇదివరకటి నియామకం ఒప్పందంలోని పద్ధతుల ప్రకారమే మరొక సంవత్సరం ఆయనను ప్రధాన ఇంజనీరుగా ప్రభుత్వం నియమించింది.

ఉద్యోగులా ఉద్యోగాలూ

హైదరాబాదు, ఏప్రిల్ 23: అంతరంగిక వ్యవహారాలశాఖ కార్యదర్శి శ్రీ వి. రాజేశ్వరరావుకు నిన్నటినుంచీ 40 రోజుల సెలవు మంజూరయింది. ఆయన సెలవులో ఉండగా అంతరంగిక వ్యవహారాలశాఖ కార్యదర్శి ఉద్యోగబాధ్యతలను ఆ శాఖ ఉపకార్యదర్శి శ్రీ ఎన్. రామేశన్ చూస్తారు.

గుంతకల్లు పాఠశాల పాలకవర్గం ఎన్నిక

గుంతకల్లు, ఏప్రిల్ 21 : యస్. జె. పి. ఉన్నతి పాఠశాల పాలకవర్గం నూతన సభ్యుల ఎన్నిక మొన్న జరిగింది.

అధ్యక్షులు: శ్రీ యస్. నారాయణప్ప ఉపాధ్యక్షులు: శ్రీ ఎ. దేవేంద్రప్ప, కార్యదర్శి: శ్రీ ఎ. రామప్ప, సంయుక్త కార్యదర్శి: శ్రీ యస్. విరూపాక్షరెడ్డి, కోశాధికారి: శ్రీ యస్. లక్ష్మీనారాయణగుప్త, సభ్యులు శ్రీయుతులు జి. పి. తిమ్మారెడ్డి బి. పవప్పశెట్టి, జి. యస్. రాము, ఆర్. వెంకట్రామశాస్త్రి, ఒ. మల్లప్పగౌడ్, పి. రామలింగగౌడ్, పి. కె. రామారావు పాఠశాల భవనాల నిర్మాణానికి నిధి సేకరణకై ఉపసంఘం ఏర్పరచారు.

'ఓవర్‌బ్రిడ్జి' నిర్మాణానికి పురపాలకుల వాటా

పని ఎంత జరిగిందీ తెలిసికోకపోవడంవల్ల కంట్రాక్టరుకు రు 8,80,500 అధికంగా చెల్లించారు పునాదిని పూడ్చడంలో అత్యధికమైన రేటుద్వారా కంట్రాక్టరుకు మరో రు1,09,140 లు అదనంగా ఇచ్చారు. ఈ పూడ్చేందుకు నూరు ఘనపుటడుగులకు కంట్రాక్టరు రు 12-6-0 వసూలు చేశాడు. కాని ఈ పనికి నిర్ణీతరేటు వేయి ఘనపుటడుగులకు రు 9-4-0. నిర్ణీతరేటుకన్నా ఇచ్చిన రేటు 13 నుండి 14 రెట్లు అధికంగా ఉంది. పైగా ఈ పూడ్చడంలో మిగిలిపోయిన రాళ్లను కూడా కంట్రాక్టరునుండి తీసుకోలేదు. పునాదికి ఉపయోగించిన రాతిని కంట్రాక్టరుకు తక్కువ రేటుకు అమ్మారు. దీనివల్ల రు 50,640 లు నష్టం వచ్చింది. పునాదికి రాయి తీసుకువచ్చిన ప్రతి లారీకీ ఒక అరమైలు దూరానికి అధికంగా చెల్లించినందున మొత్తం రు 8,14,192 లు అనవసరఖర్చు జరిగింది. త్రోవలో ఒక కొండవ అడ్డు ఉండడంవల్ల ఈ అరమైలూ చుట్టురావలసివచ్చిందని శిల్పి చెప్పారు. కాని ఈ కొండవను తొలచాలి నూనీ వేశారు. ఈ పని ముందే జరిగిఉంటే ఈ అనవసరఖర్చు తప్పేది."

ప్రభుత్వ డైరెక్టరు బాధ్యతనుగురించి ఇలా పేర్కొన్నారు. "ఈ హోటల్ పై ప్రభుత్వం పూర్తి అధ్వర్యం తీసుకొన్న 1956 మే 30 వ తేదీకి ముందు సంస్థ ఆర్థిక స్థితిగతులకు సంబంధించి మార్గదర్శి ప్రభుత్వ డైరెక్టర్ల బాధ్యత పరిమితమై ఉన్నదని ప్రభుత్వం తెలిపింది. కాని జరుగుతున్న పనిపై పరిశీలన ప్రభుత్వ విధానానికి సంబంధించదని, డైరెక్టరు ప్రభుత్వ విధానానికి సంబంధించినంత వరకే బాధ్యత వహించారనీకూడా ప్రభుత్వం తెలిపింది."

ఇతరదేశాలకు సైనిక సహాయం

అమెరికా ప్రజాప్రతినిధి సభ తాలూకు సంఘంలో కోత

వాషింగ్టన్, ఏప్రిల్ 23: విదేశాలకు ఆయుధ సహాయం నిమిత్తం అమెరికా అధ్యక్షుడు కోరివున్న 180 కోటి డాలర్లలోను 16 కోట్ల డాలర్లు తగ్గింపుకు, అమెరికా ప్రజాప్రతినిధిసభ తమకు విదేశవ్యవహారాల సంఘం ఓటుచేసింది.

రేపు జూలైనుంచి ఈ సహాయం జరగాలని శ్రీ ఐసెన్‌హోవర్ కాంగ్రెస్‌కు సూచించివున్నారు. ఆయుధసహాయం క్రింద, ఆర్థికసహాయం క్రింద, మొత్తం 890 కోట్ల డాలర్లు కావాలని ఆయన కాంగ్రెస్‌ను అభ్యర్థించి వున్నారు.

ఈ మొత్తం సహాయాన్ని గూర్చి, ఈ సంఘం అభిప్రాయం తేలిన అనంతరం, ఈ వ్యవహారం ప్రజాప్రతినిధి సభ ముందుకువస్తుంది.

పిలింవుత్పత్తికి కర్మాగారం ఏర్పాటు

వాణిజ్య మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24: సినిమాల ఎన్నడే, ఫోటోగ్రఫీకి వాడే ఫిలింవుత్పత్తికి కర్మాగారం ఏర్పాటుచేయాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్నది. ఇందుకు గా 7 కోటల 50 లక్షల ఖర్చు అందవచ్చేశారు.

ఇవ్వాళ రాజ్య సభలో శ్రీ మహేశ్వరనాయక్ కు ఈవిషయాన్ని తెలియజేస్తూ కొద్ది నెలల్లో ఈ పథకం గూర్చి చర్చించేందుకు తూర్పు జర్మనీ నుండి ఆగ్రా ప్రతినిధులు రానున్నారని వాణిజ్యమంత్రి శ్రీమతి శారదా నాయర్ చెప్పారు.

ఆగ్రా (తూర్పు జర్మనీ) కర్మాగారాన్ని ఉదాహరణగా పెట్టి ఏర్పాటు చేయాలని సిఫారసు చేసినట్లు కూడా ఆయన చెప్పారు.

గ్వాలియర్, ఏప్రిల్ 24: మధ్య ప్రదేశ్ భిండ్ జిల్లాలోని కవవాస్ గ్రామంలో జరిగిన అగ్నిప్రమాదంలో 30 మంది మరణించారని తెలిసింది. పశువులు కూడా ఈ ప్రమాదంలో చనిపోయి ఉంటాయని తెలుస్తోంది.

'జీవితభీమా సంస్థల పెట్టుబడులపై అదేపనిగా విచారణకు వీలులేదు'

ప్రత్యేకంగా ఏదైనా విషయం వచ్చినప్పుడు దర్యాప్తు జరిపిస్తామని మొరార్జీ వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24: జీవితభీమా సంస్థల పెట్టుబడుల విషయంలో అదేపనిగా విచారణ జరిపిస్తూ ఉండటానికి వీలుపడదని, కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ స్పష్టంచేశారు. ఫలానాసంస్థలో ప్రత్యేకించి ఆరూ లోటుబాట్లు ఉన్నట్లు ప్రభుత్వదృష్టికి వస్తేనేతప్ప, లేకపోతే దర్యాప్తు జరిపించటం సాధ్యంకాదని వీరన్నారు.

అంతా సవ్యంగానే ఉన్నట్లు ప్రభుత్వం భావిస్తున్నదనీ, కొంతకాలం యీ పెట్టుబడుల విషయంలో, ఎలాంటి విచారణగానీ జరిపించవలసిన ఆవశ్యకత కనిపించటం లేదనీ, లోక్ సభలో శ్రీ దేశాయ్ వివరించారు.

పెట్టుబడుల విషయంలో, జీవిత భీమా సంస్థ ఎలాంటి విధానాన్ని అనుసరించవలసిందీ, యీ పెట్టుబడుల వ్యవహారాలను ఏ పంథా నిర్వహించేదీ జాగ్రత్తగా పరిశీలిస్తున్నామని, శ్రీ దాసప్ప ప్రశ్నలకు సమాధానంగా ఆర్థికమంత్రి చెప్పారు. ఈ విషయాలపై నిర్ణయాలు జరిగినప్పుడు సభకు నివేదిస్తామన్నారు.

'ముంద్రా వ్యవహారాలు అట్లా ఉంచి, ఆరోపణలు జరిగిన మరికొన్ని లావాదేవీలుగూడా యితరత్రా ఉన్నట్లు ప్రభుత్వ దృష్టికి వచ్చిందా?' అని యింతకుముందు శ్రీ వాలీస్ చంద్రమాఝీర్ అడిగారు.

దీనికి ఆర్థికశాఖ ఉపమంత్రి శ్రీ బి. ఆర్. భగత్ సమాధానంచెబూ ముంద్రా వ్యవహారాలు మినహాయించి, తమకు యితర గోడవలు ఏవీ తెలియవన్నారు. జీవిత భీమాసంస్థ పెట్టుబడుల వివరాలను ప్రభుత్వం, యిదివరకే సభకు నివేదించిందన్నారు.

జీవిత భీమాసంస్థల లోగడ పెట్టుబడులనుగురించి దర్యాప్తు జరిపించటం వాంఛనీయంకాదని శ్రీ భగత్ వ్యక్తం చేశారు.

వెనుకటి భీమాసంస్థల పెట్టుబడులు కొన్ని బాగాలేవనీ ప్రభుత్వ భీమా సంస్థకుకూడా వాటిని పుణికి పుచ్చుకొన్నదనీ తెలిపారు.

శ్రీ ఇందూలాల్ యాజ్ఞిక్ : ఇప్పుడు లాభాలు పంచుకుంటున్న సంస్థలనుంచి, భీమాసంస్థ పెట్టుబడులను తిరిగి స్వాధీనం చేసుకోటానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

శ్రీ భగత్ : అలాంటి మొత్తాలను రాబట్టుకోటానికి జీవితభీమాసంస్థ సమస్త చర్యలు తీసుకుంటున్నది. న్యాయసంబంధమైన చర్యలుగూడా ఆలోచనలో ఉన్నవి.

వెనుకటి సేవనల్ ఇన్‌స్యూరెన్స్ కంపెనీ పెట్టుబడుల విషయమై వచ్చిన ఒక ప్రశ్నకు సమాధానంగా ప్రభుత్వం స్వాధీనం చేసుకోనేముందు పెట్టుబడి హామీ నిధినుంచి యీ కంపెనీ రెండు ప్రైవేటుసంస్థల్లో రు 650 లేలు పెట్టుబడి పెట్టిందన్నారు.

ఈ ప్రైవేటు సంస్థలు, శ్రీ సింఘానియా యాజమాన్యంలోనివని భావిస్తున్నట్లు, శ్రీ హేమ్ బారువాకు జవాబిచ్చారు.

వాతావరణం

మదరాసు, ఏప్రిల్ 24: ఆంధ్రప్రదేశ్ లో చెదురుగా జలులుపడ్డాయి. విశాఖపట్నంలో 2 సెం. మీ. వానపడింది. రామగుండంలో అత్యధికోష్ణం 45 డిగ్రీలు నమోదు అయింది.

	ఉష్ణోగ్రత గ	క
కళింగపట్నం	33	00
గన్నవరం	39	28
కాకినాడ	37	27
మచిలీపట్నం	34	28
నెల్లూరు	41	28
నిడదవోలు	36	27
ఒంగోలు	32	31
విశాఖపట్నం	36	25
రేంటచింతల	43	28
అనంతపురం	41	27
ఆరోగ్యవరం	37	26
కడప	43	29
కర్నూలు	42	29
హైదరాబాదు	40	26
ఖమ్మం మెట్టు	42	28
మహబూబ్‌నగరం	39	28
నిజామాబాదు	42	29
రామగుండం	45	29
భద్రాచలంరోడ్	41	28
హనుమకొండ	43	28
మదరాసు	36	28
పెంగరీరూరు	34	28
న్యూఢిల్లీ	41	29

'పరిశ్రమలపైమంచికన్న, వ్యవసాయంపైశీతకన్న'

ప్రభుత్వవైఖరిపై విమర్శ: ఆర్థిక బిల్లుకు లోక్‌సభ ఆమోదం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23: అభివృద్ధి ముదరా ప్రదానం విషయంలో పరిశ్రమలను ఒక కంటితోను, వ్యవసాయాన్ని ఇంకో కంటితోను చూస్తున్నందుకు సభ్యులు నేడు ప్రభుత్వాన్ని గట్టిగా విమర్శించారు.

ఈ ముదరాపేరు పెట్టి పరిశ్రమల యజమానులకు ప్రభుత్వం చూపించిన మినహాయింపులను కాంగ్రెస్ పక్షం సభ్యులే విమర్శించారు.

ప్రభుత్వం ధనవంతులకు అనుకూలంగా నడుస్తోందని ప్రతిపక్షాలు ఆరోపించాయి. ప్రత్యక్ష, పరోక్ష సుంకాల విధింపులో వున్న తారతమ్యాలు గూడా సభ్యుల విమర్శకు గురియైనాయి.

ఈ అన్నీ విమర్శలకు ఆర్థికమంత్రి సమాధానం ఇచ్చిన అనంతరం సభవారు ఆర్థిక బిల్లును 95-28 ఓట్లతో ఆమోదించింది. పన్నుల ప్రతిపాదనల విషయంలో కమ్యూనిస్టులకు ఆర్థికమంత్రికిమధ్య కొంత రభసగూడా జరిగింది. జీతం ప్రత్యక్షసుంకాలు అల్పంగాను, పరోక్షసుంకాలు అధికంగాను వున్నాయని కమ్యూనిస్టులు వాదించారు. వీరికి జవాబు ఇవ్వడంకోసం శ్రీదేశాయ్ రష్యాసంగతిని ఉదహరించారు. రష్యాలో ప్రత్యక్షసుంకాలవల్ల 17 శాతం ఆదాయమున్నూ, పరోక్షసుంకాలవల్ల 63 శాతం ఆదాయాన్నీ, ప్రభుత్వం సాధిస్తోందని చెప్పారు. అప్పుడు కమ్యూనిస్టులు ఇట్లా వాదించారు. ఈ జీతంలో సామాన్య మానవుణ్ని ప్రభుత్వం సరిగ్గాచూడటం లేదన్నారు. ఈ వాదాన్ని శ్రీ దేశాయ్ ఇట్లా పూర్వపక్షం చేశారు. రష్యాలో విప్లవంసాగి 40 ఏండ్లయింది. ఈ 40 ఏండ్లలోను ఆక్కడి ప్రజలకు అనుభవించడానికి తగినంత వస్తుసామగ్రి ఉత్పత్తికాలేదు. భారతదేశంలో అట్లా కాదు. భోగ్యవస్తు శాతం పుష్కలంగా వుంది. పైగా, ఇక్కడి వాటి ధరలు తక్కువ. రష్యాలో ఎక్కువ."

ఇదేవిధంగా ఆర్థికశాఖ ఉపమంత్రి శ్రీమతి తారకేశ్వరీసిన్హాతో గూడా, కమ్యూనిస్టులు కొంత తీగాపడ్డారు. నిన్న శ్రీమతి సిన్హా, రష్యాలో ఆగస్టులో విప్లవంసాగినటు మాట్లాడింది. కమ్యూనిస్టు నేడు ఆ ఆగస్టు విప్లవం అంటూ ఎక్కడా లేదని, జరిగింది అక్టోబరు విప్లవం అని శ్రీమతి సిన్హాకు తెలియజెప్పారు.

శ్రీమతి సిన్హా నేడు రష్యానుగూర్చి ఏమీ చెప్పలేకుండా వుండే పరికి కమ్యూనిస్టు సభ్యురాలు శ్రీ పార్వతీ కృష్ణన్ కల్పించుకొని "రష్యా అనే దేశం ఎక్కడా లేదు. వున్నది సోవియట్ యూనియన్" అన్నారు. అప్పుడు శ్రీమతి సిన్హా, శ్రీమతి కృష్ణన్ ను "పూరికే నటించకోండి—" అంటూ ఏమో అనబోయారు, కాని ఆ మాటలు పూర్తిగా విన్పించలేదు.

బిల్లుమీద చర్చలో, కాంగ్రెసు సభ్యులు, ప్రభుత్వం పరిశ్రమలకు అభివృద్ధి ముదరా విషయంలో చూపిస్తున్న మినహాయింపులను గూర్చి గట్టిగా విమర్శించారు. ప్రభుత్వం ఖాతాల తనిఖీ సంఘం అధ్యక్షుడు శ్రీ టి. యన్. సింగ్, ప్రసంగంలో దేశీయం ఇటు పంటి సౌకర్యాలను పరిశ్రమల యజమానులకు, వ్యాపారస్థులకు కల్పించినజాడ కన్పించదని, ఇప్పుడు ఈ సౌకర్యాలను ప్రభుత్వం ఇస్తున్నదంటే, దొడ్డిదారిని పరిశ్రమలను బలపరచడానికి ప్రభుత్వం పూనుకుంటున్నదని అర్థం అని విమర్శించారు.

ఈ విమర్శను తట్టుకోడానికి గాను, ఈ మినహాయింపులను శ్రీ దేశాయ్ గట్టిగా సమర్థించుకోవలసి వచ్చింది. "దేశంకోసం ఈ మినహాయింపులు చూపించాముగాని, వ్యాపార సంస్థలను యేగడంకోసం కాదు" అని ఆయన సమాధానం ఇచ్చారు.

బిల్లునుగూర్చి తృతీయపాఠం సాగుతున్నప్పుడు శ్రీ బ్రజ్ రాజాసింగ్ తిరిగి ఈ ముదరా మినహాయింపుల విషయం ప్రస్తావించి, ప్రభుత్వం పరిశ్రమలను ఒకవిధంగాను, వ్యవసాయాన్ని ఇంకోవిధంగాను చూస్తున్నదని, పరిశ్రమలకు ముదరాలు చూపించి, వ్యవసాయానికి ముదరా చూపించకపోవడంలో అర్థం ఏమిటని ప్రశ్నించారు.

శ్రీమాల్ చాంద్ జైన్ (కాంగ్రెసు) ప్రతిపక్షులు చేసిన కొన్ని ఆరోపణలను ఖండిస్తూ, ప్రభుత్వం ధనవంతులకు అనుకూలంగా వున్నదనడం సబబు కాదన్నారు.

ఈ చర్చలో శ్రీమతి పార్వతీకృష్ణన్, శ్రీ రణబీర్ సింగ్, శ్రీ ఎస్. ఎం. బెనర్జీ, శ్రీ ఆర్. కె. కౌదిల్‌కర్, ప్రభృతులు గూడా మాట్లాడారు. విదేశాలనుంచి, విదేశద్రవ్యం పేరుపెట్టి, పెట్టుబళ్ళను ఆహ్వానించడంలో చాలా ప్రమాదాలు వున్నాయని, అందువల్ల, ఈ పెట్టుబడుల విషయమై ప్రభుత్వం జాగ్రత్తవహించడం మంచిదని హెచ్చరించారు.

చర్చకు సమాధానం యిస్తూ శ్రీ మొరార్జీ ఈవిదేశీసహాయంవిషయమై ప్రస్తావించారు. మిత్రదేశాలు సహాయం చేస్తే, భారతదేశం తప్పకుండా స్వీకరిస్తుందని ఆయన స్పష్టం చేశారు. "ఆ పెట్టుబళ్లు ఈ దేశంలోకి ప్రవేశించిన తర్వాతే, వాటిమీద ఆదాయం అంతా ఈ ప్రభుత్వానికేగాని, ఇంకోవిధికాదు. ఈ దేశం విభాగాలను ఏ ఇతర దేశమూ నిర్జయించబోవడం లేదు" అన్నారు.

దేశంలో ధనవంతులు మరీ ధనవంతులు, బీదవాళ్లు మరీ బీదవాళ్ళు అయిపోతున్నారని సభ్యులు చేసిన వాదాన్ని శ్రీ మొరార్జీ తిరస్కరించారు. పట్టణాలలో నేమి, పల్లెలలో నేమి, ఇళ్ళులేని వాళ్ళు, ఇప్పుడు చాలా ఇళ్ళు కట్టుకుంటున్నారు. పూర్వం చిన్న ఇళ్ళవాళ్ళు ఇప్పుడు పెద్ద ఇళ్ళు కట్టుకుంటున్నారు. కనీళ్ళు వున్న అందరికీ ఇవి కన్పిస్తాయి. ఆకళ్ళు వుండీ, చూడం అంటున్న వాళ్ళకు, ఏమీ కన్పించవు" అన్నారు.

సింగరేణి గనుల వృద్ధికి కేంద్రం 4 కోట్లు ఇవ్వాలి

నిర్వహణలో వాటా ఇవ్వడానికి రాష్ట్రప్రభుత్వం పరతు

['ఆంధ్రపత్రిక' ప్రతినిధి]

హైదరాబాదు, ఏప్రిల్ 24: సింగరేణిగనుల అభివృద్ధి పథకాన్ని అమలు జరిపేందుకు గనుల నిర్వహణ సంస్థకు రు 4 కోట్లు అప్పుగా ఇవ్వడానికి కేంద్ర ప్రభుత్వం ఇష్టపడితే గనుల పెట్టుబడి వాటాలలో నూటికి 40 వంతులు కేంద్రానికి ఇవ్వడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సిద్ధంగా ఉన్నది.

సింగరేణి గనుల అభివృద్ధికి డబ్బు ఇవ్వాలంటే పెట్టుబడిలో మూడవవంతూ, సంస్థ నిర్వహణ తనకు ఇవ్వాలన్న పరతును కేంద్రప్రభుత్వం సూచించింది లోక్ సభలో కేంద్ర ఆర్థికమంత్రి చెప్పినట్లు వెలువడినవార్తపై వ్యాఖ్యానిస్తూ ముఖ్య మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి పై విధంగా చెప్పారు. ముఖ్య మంత్రి ఇంకా ఇట్లా అన్నారు: "వాటా పెటుబడిలో యూడవ వంతు కంటే ఎక్కువే కేంద్రానికి ఇస్తాను. వాస్తవానికి ఆ గనుల అభివృద్ధికి కేంద్రప్రభుత్వం పెటుబడి ఏమీ ఇవ్వకపోయినా, గనుల నిర్వహణ సంస్థలోని మొత్తం ఆరుగురు డైరెక్టర్లలోనూ, ఇద్దరిని కేంద్రప్రభుత్వం నూచించేవారిని నియమిస్తాము. మిగతా నలుగురు డైరెక్టర్లలో ముగ్గురు రాష్ట్రప్రభుత్వం నియమిస్తుంది. ఇతర వాటాదారుల తరపు ప్రతినిధి ఒక డైరెక్టరుగా ఉంటారు. కేంద్రప్రభుత్వ సహాయం మేమీ లభించకపోయినా ఆ సంస్థ వచ్చే రెండు సంవత్సరాలలో అదనంగా పది లక్షల టన్నుల బొగ్గు సప్లయి చేస్తుంది. తద్వారా గనులను విస్తృతిచేసి అభివృద్ధి చెయ్యడానికి ఒక బ్యాంకు నుంచి రు 1 కోటి అప్పును నిర్వహణ సంస్థ సమకూర్చుకొన్నది." (సింగరేణి గనుల అభివృద్ధి పథకానికి మొత్తం రు 4 కోట్లు అవుతుంది. ఆ పథకం అంతా అమలుజరిగితే దక్షిణ భారతి మంతటికీ సరిపోయే బొగ్గు సింగరేణిగనులలో తయారవుతుంది.)

సిర్పూరు కాగితాల మిల్లు

"శతాబ్దాలుగా కొన్ని కోట్లమంది కోల్పోయిన ఉద్యోగాలలో కోల్పోయినవి మించే సందర్భాలలోకూడా సిర్పూరు కాగితాలమిల్లు, పేపర్ సిల్కు ఫ్యాక్టరీలలో స్థానికులను నిర్బంధ్యం చేస్తున్నారని కొన్ని ఫిర్యాదులు వచ్చినవి. ఆ వ్యవహారాన్ని ప్రభుత్వం పరిశీలిస్తుంది" (ఈ రెండు ఫ్యాక్టరీలూ ఇప్పుడు బిర్లాల నిర్వహణలో ఉన్నవి.)

ఇవాళ్ళ మధ్యాహ్నం జరుగనున్న ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుపదవి ఎన్నికగురించి అడుగగా, అందులో చిక్కేమీ లేదనీ, ఎవరు ఎన్నికయినా ఏకగ్రీవంగా ఎన్నికవుతారనీ, ప్రదేశ్ కాంగ్రెసు కొత్త అధ్యక్షుడు తన కార్యవర్గంలో సంస్థలోని విభిన్నాభిప్రాయాలవారికి ప్రాతినిధ్యం ఇస్తారని తన నమ్మకమనీ ముఖ్యమంత్రి చెప్పారు. ఇంకా ఇట్లా అన్నారు: "ఎవరూ అడుగక పోయినా చాలా కాలంగానన్ను సమర్థిస్తూ వచ్చిన కొందరుమిత్రులనున్నిత్యం చేసి రెండో పర్యాయానికి చెందినచాలామందినిశాసనసభా కాంగ్రెసు కార్యవర్గంలోకి చేసుతీసుకున్నాను. కాంగ్రెసు సంస్థను పటిష్టం చెయ్యడానికి వినియోగపడుతుందనే నమ్మకంతో వారు యీ చర్యకు పాల్పడినట్లు తెలుస్తోంది. కాంగ్రెసు కార్యవర్గములలో ఒకరినీ, ఉపనాయకుణ్ణీ నన్ను సమర్థించే వారినుంచి నియమించడంలో తప్పేమీ లేదని అనుకుంటున్నాను."

కాంగ్రెసు సంస్థలోని అన్నివర్గాల విశ్వాసాన్ని పొందిన వ్యక్తిని ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడుగా ఎన్నుకుంటే బాగుంటుందని సూచినా ఆఖిలభారత కాంగ్రెసు అధ్యక్షుని వద్దనుంచి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుకు తంతి వచ్చినసంగతి తనకు తెలియదని ముఖ్యమంత్రి అన్నారు.

ఆంధ్రకాంగ్రెసు అధ్యక్షుడుగా శ్రీ రంగారెడ్డి ఎన్నిక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24: ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడుగా తాడేపల్లి కాంగ్రెసు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ పిడిపర్తి రంగారెడ్డి ఇవాళ్ళ ఏకగ్రీవంగా ఎన్నికయినారు. ఈ ఎన్నిక కోసం ప్రకాశం మండిరంలో ఇవాళ్ళ జరిగిన ప్రదేశ్ కాంగ్రెసు పార్టీ, పనులు నిర్వహించిన అఖిలభారత కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు అధ్యక్షత వహించారు.

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుపదవికి శ్రీ పిడిపర్తి రంగారెడ్డి పేరు రెవిన్యూ మంత్రి శ్రీ కళా వెంకట్రావు ప్రతిపాదించగా ప్రదేశ్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ నూకల రామచంద్రారెడ్డి బలపరిచారు.

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుపదవికి ఇంకొక అభ్యర్థిపేరు మరెవరూ ప్రతిపాదించనందున శ్రీ పిడిపర్తి రంగారెడ్డి అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నికైనారని ప్రకటించారు.

అంతకుముందు గతిఅయిదు సంవత్సరాలుగా ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడుగా శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు చేసిన కృషిని ప్రశంసిస్తూ శ్రీ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ప్రతిపాదించిన తీర్మానాన్ని ప్రణాళికలశాఖ మంత్రి శ్రీ పల్లూరి బసవరాజు బలపరిచారు. తీర్మానాన్ని సర్వసభ్యసమావేశం ఆమోదించింది. ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడి పదవికి కొంతకాలం క్రింట శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు ఇచ్చిన రాజీనామానుకూడా సర్వసభ్య సమావేశం ఆమోదించింది.

టెండరు నోటీసు

(దాతారామ మునిసిపాలిటీ)

1958-59 సంవత్సరమునకు లయిసెంసు పాములు సప్లయి చేయుటకు సీలు వేసిన టెండరులు తే 5-1958 తారీఖు సాయంత్రము 4 గంటలలోపుగ తీసుకొనబడును. ఇతరవివరములు ఆఫీసుకు వ్రాసి తెలుసుకొనవలెను. టెండరుతోడు 50/-లు ధరావతు చలానా జతపరచవలెను. ధరావతులేని టెండరు నిరాకరింపబడును.

దాతారామ మునిసిపల్ ఆఫీసు, దాతారామ.

పి. వి. సుబ్బయ్య, స్పెషల్ ఆఫీసరు. 25-4-1958.

పశ్చిమ గోదావరిజిల్లా కిసాన్ సమ్మేళన్ మహాసభలు

ఏలూరు కేసరిటాకీస్‌లో ది 27-4-1958 ఆదివారము

సభా ప్రారంభకులు:—ఆచార్య రంగా M. P.

అధ్యక్షులు:—డాక్టర్ చెన్నారెడ్డి M. L. A.

జండా ప్రతిష్ఠావకులు-శ్రీ గుంజవల్లి బాపయ్య M. L. A.

యింకా పలువురు రైతు నాయకులు పాల్గొందురు.

జిల్లాలోని రైతాంగం హెచ్చుగా సభలకు హాజరై సభలు జయప్రదముగా జరుపుటకు సహాయపడగోరదము.

ఏలూరు, ప. గో. జిల్లా. } ఇట్లు, ఆహ్వానసంఘము.

టెండరు నోటీసు

1368 ఫసలీలో అనగా 1-7-1958 మొదలు 30-6-1959 వరకు ఒక సంవత్సరమునకు, తిర

దేవాలయాల ప్రాంతీయ సంఘాలు

మంత్రి శ్రీ భగవంతరావు వివరణ

హైదరాబాదు, ఏప్రిల్ 23: దేవాలయాల నిర్వహణకు ఏర్పాటైన ప్రాంతీయ సంఘాలను రద్దుచేసి విశ్వహిందూ సంఘం సిఫార్సులను అమలు జరిపే సంగతిని ప్రభుత్వం శ్రద్ధగా ఆలోచిస్తోందని దేవాదాయ, ధర్మదాయాల శాఖామంత్రి శ్రీ అనగాని భగవంతరావు ఇవాళ చెప్పారు.

ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలలో అమలులోఉన్న దేవాదాయ ధర్మదాయాల చట్టాలను సమన్వయంచేసే బిలును తయారుచేస్తున్నారు. ఆ రెండు చటాలనూ సమన్వయం చేసినతరువాత ప్రాంతీయ సంఘాలను రద్దుచేసి విశ్వహిందూసంఘం సిఫార్సులను అమలు జరపడం జరగవచ్చు.

ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాల ధర్మనిధుల నిర్వహణశాఖ కమీషనర్ ఉద్యోగాలను ప్రభుత్వం కలిపివేసింది. ఆ ఉత్తరువుల ప్రకారం ఆంధ్రప్రాంత దేవాదాయ ధర్మదాయాలశాఖ కమీషనరును ఆంధ్రప్రదేశ్ దేవాదాయ ధర్మదాయాలశాఖ కమీషనరు -డైరెక్టరని వ్యవహరిస్తారు. తెలంగాణా ప్రాంత దేవాదాయ, ధర్మదాయాలశాఖ కమీషనరును ఆంధ్రప్రదేశ్ దేవాదాయ ధర్మదాయాలశాఖ అదనపు కమీషనరు, డైరెక్టరు అని వ్యవహరిస్తారు. తెలంగాణాలోని పంథాలను తనిఖీచేసే అధికారం దేవాదాయ, ధర్మదాయాల శాఖ డైరెక్టరుకు ఉంటుంది. ఇప్పటి మాదిరిగానే తెలంగాణాలోని పంథాల నిర్వహణ వ్యవహారాలను అదనపు డైరెక్టరు-కమీషనరుకు ఉంటుంది. ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాల దేవాదాయ, ధర్మదాయాలశాఖలు రెండింటికీ కలిపి ఒకేఒక కాఠ్యాలయం త్వరలో ఏర్పాటవుతుంది.

సెలెక్ట్ - మద్రాసు

2 వ విజయవంతమైన వారం.

పూర్తి నిర్మించిన

'మాయి బాప్'

శ్యామా, బల్‌రాజ్ సహాని, జానీ వాకర్.

సంగీతం: ఒ. పి. నయ్యర్.

రోజూ మ॥ 8; సా॥ 6¼; రా॥ 9¼.

2 వ విజయవంతమైన వారం

శ్రీ పద్మనాభ - మద్రాసు

రోజూ 3 ఆటలు.

మ॥ 8-15; సా॥ 6-15; రాత్రి 9-30.

ఉర్దూ కవిత్వ, సారస్వత రసాస్వాదకులకు పరిచితమైన కవయిత్రి ఉమావ్ జాన్ అదా జీవితముపై ఆధారపడిన చిత్రము. మానవ హృదయాన్నికి హత్తుకొనిపోవు చక్కని గాథ.

మెహందీ

జయశ్రీ - అజిత్ - వీణ - లలితా పవార్ - కుమార్.

డైరెక్షన్: ఎస్.ఎం. యూనస్, | సంగీతం: రవి.

పుష్ప పిక్చర్స్ వారి విడుదల.

మొదటి పైకెండు తరగతులకు ముందుగా సీట్లు బుక్కు చేసుకొనవచ్చును.

తెంగుళూరు, మద్రాసు, హైద్రాబాద్ పిలుపు ననుసరించి రాక!

కవిరాజ పండిత దుర్గాదత్త శర్మ వైద్య వాచస్పతి ప్రపంచ ప్రఖ్యాత "నవరత్నకల్ప" కనిపెట్టినవారు మీ వారం తీర్చుటకు విచ్చేసెదరు.

బెంగుళూరు: తరుగు ప్రయాణంలో ప్రతినెల 25(సా॥ 4—7-30) మద్రాసు ఉడ్‌లాండ్ హోటల్. నెం. 5 సంపంగిటాంక్ రోడ్ ఫోన్: 2161.

మదరాసు: తరుగు ప్రయాణంలో ప్రతినెల 26వతేదీ ఉ॥7.30నుండి12-30 సా॥4నుండి 7-30 వరకు అంబాసిడర్ హోటల్, 151 మౌంట్‌రోడ్, ఫోన్: 84291.

హైద్రాబాదు: (తరుగుప్రయాణం) 27 వ తేదీ (ఉ॥9-30-12-30; సా॥ 4—7-30) తాజ్‌మహల్ హోటల్. కింగ్‌కోఠీరోడ్, ఫోన్: 5691.

పై వేళల గమనించి విలువైన వైద్య సలహా పొందుడు వేళలు తప్పకుండుటకు వీలు విమానంలో వెళ్లుడు.

"నవరత్న కల్ప వాడండి"

పత్రాలు. మాణిక్యాలు ముత్యాలు పగడాలు, వజ్రాలు, గోమేధికములు, నీలమణులువగైరా కొమ్మిది విలువగల రాళ్లు కలిసినది.

అన్నివిధములైన దీర్ఘవ్యాధులు. మొండివ్యాధులు నివారణకు, ఆరోగ్యమును చేకూర్చుటకు ఆదర్శబొవరము ఇదిఒక్కటే.

అడ్రసుకు ఉచిత లిటరేచరుకు:

NAVRATNA KALPA PHARMACY
Jullundur City (India)

Grams: Navratna" Phone: 401

Printed and Published for Nageswara Rao Estates (private) Ltd., by S. Radhakrishna at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Editor S. Sambhuprasad.

ఆంధ్ర, హైదరాబాదు తంతితపాలశాఖలు

ఏకీకరణ జరగాలని సిబ్బంది విజ్ఞప్తి

రాజమండ్రి, ఏప్రిల్ 21: తపాల సిబ్బంది సంఘం వాలవార్షిక సమావేశం నిన్న విక్రమహాలులో జరిగింది. ఆంధ్ర, హైదరాబాదు తపాలాశాఖలను ఏకీకరణచేసి పోస్టుమాస్టర్ జనరల్‌ను నియమించవలసినదిగా కోరారు. శ్రీ దేవరాజన్ (సూపరింటెండెంట్ గోదావరి డివిజన్) ప్రారంభోపన్యాసంలో ఉద్యోగం సమస్యలలో సహకరిస్తామని హామీఇచ్చారు.

శ్రీ శ్రీపాద నరసింహం మాట్లాడుతూ కార్మికోద్యమ చరిత్రను, తంతి తపాలా, ఉద్యోగుల సమస్యలను వివరించారు. ప్రభుత్వ కార్మిక విధానమును తీవ్రంగా విమర్శించారు.

సంఘాధ్యక్షులు శ్రీ యమ్. వి. శాస్త్రి మాట్లాడుతూ తపాలాశాఖ సమ్మె విరమణను ప్రస్తావించి ఉద్యోగులను అభినందించారు. ఈ క్రిందివారు కార్యవర్గముగా ఎన్నికయ్యారు. అధ్యక్షులు శ్రీ యమ్. వి. శాస్త్రి, ఉపాధ్యక్షులు: శ్రీ యస్. మహాదేవయ్య, జి. జె. ఆర్. ఆంజనేయులు, కార్యదర్శి: శ్రీ వై. సుబ్రమణ్యం, సహాయకార్యదర్శులు: శ్రీ టి. వి. వి. సత్యనారాయణమూర్తి, శ్రీ జె. బ్రహ్మయ్యశాస్త్రి, కోశాధికారి: శ్రీ పి. నాన, సహాయ కోశాధికారి. శ్రీ బి. అప్పారావు, ప్రచార కార్యదర్శి: శ్రీ సి. హెచ్. వి. సుబ్రహ్మణ్యం.

సభ్యులు: శ్రీయుతులు-ఆచారి, సి. హెచ్. శేషగిరిరావు, యమ్. బాపన్న, టి. వి. జి. ఆర్. కృష్ణమూర్తి, సి. హెచ్. రామశేషగిరిరావు, ఆర్. రామారావు, ఆజమాలిబేగ్, వై. రామారావు, సర్కిల్ కాన్సిలరు: శ్రీ యస్. రామారావు, కార్యదర్శి: శ్రీ వై. సుబ్రహ్మణ్యం.

సర్కిల్ సమావేశానికి ఈ క్రింది వారు ప్రతినిధులుగా ఎన్నికయ్యారు: శ్రీయుతులు: బి. అప్పారావు, ఆచారి, వై. సుబ్రహ్మణ్యం, ఆడిటర్లు శ్రీ యమ్. వి. వెల్లింగ్టన్, శ్రీ వి. లక్ష్మణమూర్తి.

శ్రీ బి. బ్రహ్మజీరావు (ఆసిస్టెంట్ సూపరింటెండెంట్) ప్రభుత్వ కార్మిక విధానంగురించి ప్రసంగించారు. స్వ. వి.

విశాఖపట్టణ విభాగం తపాలా ఉద్యోగాలు

చోడవరం, ఏప్రిల్ 21: విశాఖపట్టణ విభాగం తపాలా ఉద్యోగుల సంఘ చతుర్థ మహాసభ నిన్న ఇక్కడ శ్రీ ఎన్. సోమయాజులు అధ్యక్షతన జరిగింది.

ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ ఎన్. జగన్నాధస్వామి సభికులకు స్వాగతం చెప్పారు. శ్రీ డి. లక్ష్మణకవి ప్రార్థన గీతం గానం చేశారు. శ్రీయుతులు డి. యజ్ఞేశ్వరరావు, సి. వీరభద్రరావు, బి. సోమయాజులు, డి. శ్రీరామమూర్తి బి. శ్రీరామమూర్తి ఉపన్యసించారు. సభకు దాదాపు 400 మంది ఉద్యోగులు హాజరయ్యారు. సంఘనూతన కార్యవర్గానికి దిగువసభ్యులు ఎన్నికయ్యారు: అధ్యక్షుడు-శ్రీ ఎన్. సోమయాజులు; ఉపాధ్యక్షులు-శ్రీయుతులు ఎ. సత్యనారాయణ, ఇ. అప్పలనరసింహం; కార్యదర్శి-శ్రీ బి. బాలయ్య.

కనకమ్మ సత్రం మాధ్యమిక పాఠశాల

ఉన్నత పాఠశాలగా మార్చాలని విజ్ఞప్తి

తిరుత్తని, ఏప్రిల్ 21: అరుంగొళం పళి పట్టు సమాజాభివృద్ధి కేంద్ర నిర్వహణ సంఘం సమావేశం నిన్న కనకమ్మ సత్రం గ్రామంలోని జిల్లాబోర్డు మాధ్యమిక పాఠశాల ఆవరణలో డిప్యూటీ కలెక్టరు, శ్రీ కొండారెడ్డి అధ్యక్షతన జరిగింది.

కేంద్రం అధికారి శ్రీ ఎం. మస్తానా యీ కేంద్రానికి ప్రభుత్వం కేటాయించిన రు 15 లక్షలను వచ్చించిన తీరును సమీక్షించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి రు 63 వేలు మాత్రమే కేటాయించారు. గత సంవత్సరం ప్రభుత్వం కేటాయించిన రు 15 లక్షలను పూర్తిగా వినియోగించినందుకు శ్రీ ఎం. మస్తానాను సభ్యులు ప్రశంసించారు.

సమాజాభివృద్ధి ప్రాంతంలో నిర్వహించదగు వివిధ కార్యక్రమాలపై శ్రీయుతులు కె. కొండారెడ్డి, ఎం. మస్తానా, పి. గోపాలరెడ్డి, జి. మునిరత్నంనాయుడు మాట్లాడారు. కనకమ్మ సత్రంలో ప్రస్తుతమున్న జిల్లా బోర్డు మాధ్యమిక పాఠశాలను తక్షణ విద్యా సంవత్సరారంభంనుంచీ ఉన్నత పాఠశాలగా మార్చాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విద్యాశాఖాధికారులను, భవన నిర్మాణానికి ఆర్థిక సహాయం చేయమని భారత సేవక్ సమాజ్ (న్యూఢిల్లీ) వారిని, కోరుతూ తీర్మానాలు చేశారు.

అభివృద్ధి కేంద్రం అధికారి శ్రీ ఎం. మస్తానా చేసిన కృషికి సంఘం తరఫున అభినందిస్తూ మరో తీర్మానం చేశారు.

శ్రీ ఎ. వెంకటావలయ్య వందన సమర్పణ చేశారు.

రాష్ట్రభాషా ప్రవీణ పరీక్షా ఫలితాలు

మద్రాసు, ఏప్రిల్ 24: దక్షిణ భారత హిందీ ప్రచారసభవారు ఫిబ్రవరిలో నిర్వహించిన రాష్ట్ర భాషా ప్రవీణ-హిందీపరీక్షలో రాసిన క్రమ సంఖ్యలుగల అభ్యర్థులు ఉత్తీర్ణులైనారు.

ప్రాచీన పద్య

2 38 67 70 95 100 06 08 10 18 33 34 39 42 43 44 47 51 56 64 74 89 203 10 18 26 38 42 టు 58 60 61 62 64 66 67 68 70 71 72 74 టు 81 83 టు 89 92 టు 99 314 28 32 35 41 52 66 71 72 86 413 22 26 31 34 36 37 41 42 52 53 55 63 64 65 93 97 98 512 26 36 39 41 45 48 54 55 78 82 83 88 టు 99 602 03 04 43 టు 48 50 51 53 టు 57 60 టు 64 93 711 18 19 20 25 41 59 69 801 22 30 34 42 61 62 74 81 84 91 901 06 07 08 44 45 46 55 56 59 60 61 70 89 90 1001 03 05 టు 08 18 19 31 40 44 59 టు 66 68 టు 91 97 1103 05 07 12 18 41 70 టు 74 76 77 79 80 81 83 84 86 87 88 1212 17.

ఆధునిక పద్య

2 6 33 51 126 58 46 49 50 53 55 టు 58 64 68 71 98 99 208 19 22 23 24 39 49 55 62 63 70 74 88 300 10 16 26 38 44 45 52 55 57 59 61 63 66 67 74 75 77 78 80 టు 84 87 88 90 91 409 13 27 32 36 41 62 టు 65 69 71 81 98 512 24 55 56 59 74 75 604 07 టు 10 20 28 టు 26 31 58 60 64 69 86 98 715 33 37 40 41 42 44 టు 49 51 52 56 69 78 74 75 82 88 801 34 38 40 42 60 62 72 80 టు 90 98 902 03 06 07 08 10 16 20 టు 27 30 31 32 34 35 36 40 41 70 77 89 92 95 1024 25 32 43 51 54 55 62 64 69 76 81 83 87 90 1111 14 55 59 61 78 83 84 86 89 96 97 99 1203 06 08.

హిందుస్తానీ సాహిత్య

8 21 22 23 25 26 టు 34 47 59 62 68 72 73 74 76 77 78 81 83 87 టు 91 93 94 96 102 05 16 55 203 11 22 24 32 40 44 45 46 48 50 51 55 టు 60 62 66 68 72 74 టు 79 81 82 84 86 87 89 90 92 టు 96 98 టు 301 4 టు 9 11 24 25 28 34 35 37 38 49 50 52 66 75 76 409 16 23 25 27 35 36 56 62 65 67 70 82 టు 86 89 90 105 9 10 12 21 32 34 35 36 39 53 59 64 65 69 77 79 82 84 91 87 90 టు 99 601 టు 4 12 13 15 19 21 22 24 29 36 37 38 40 టు 43 47 టు 57 59 టు 65 75 76 88 93 99 711 21 24 34 43 58 60 62 65 66 68 69 70 72 77 99 822 24 27 35 39 44 48 901 18 54 56 58 టు 62 74 75 78 79 1001 3 5 7 8 10 18 42 63 టు 66 68 70 టు 75 77 టు 80 82 84 85 88 91 93 94 97 98 99 1117 22 టు 29 31 టు 37 39 42 47 53 57 58 60 64 70 టు 77 80 81 83 టు 88.

ప్రాంతీయ భాష

5 11 14 15 18 19 36 53 57 68 69 79 90 91 97 98 107 11 15 19 23 24 29 42 43 44 48 55 84 85 87 89 201 2 7 14 16 22 34 36 40 43 300 5 7 13 31 32 34 39 54 56 59 60 67 71 72 79 83 94 టు 97 413 14 25 35 38 39 52 55 58 67 94 96 99 501 4 8 11 12 16 25 26 27 39 40 42 43 45 46 50 60 78 86 88 89 605 8 21 29 30 37 50 53 66 68 71 75 84 86 87 92 700 4 13 18 టు 21 24 36 44 టు 47 52 53 54 62 65 74 76 79 85 91 97 801 3 టు 6 8 టు 12 16 19 21 23 29 30 36 47 68 77 84 86 900 6 7 13 14 17 18 20 టు 42 44 46 58 67 76 93 1021 29 41 53 63 64 97 1101 4 టు 7 16 19 28 29 31 33 టు 39 42 44 55 64 65 69 79 88 93 95 96 97 99 1207 8 9 12 13 15 16 19 20.

సమాజ విజ్ఞానం

20 21 23 25 29 30 60 62 63 64 72 టు 78 81 84 85 86 88 89 92 94 101 03 24 26 32 40 96 200 10 23 24 28 33 39 40 41 42 44 టు 47 50 51 55 టు 60 62 64 66 67 68 71 74 టు 79 84 టు 90 92 టు 96 98 99 313 17 28 30 52 75 76 89 94 402 09 16 26 32 35 41 43 57 70 80 టు 86 89 90 99 500 21 31 32 35 34 35 54 62 64 66 67 90 91 92 94 టు 99 601 టు 04 11 టు 14 24 36 37 40 43 45 46 47 49 50 55 56 57 59 టు 64 76 టు 79 82 92 98 710 23 29 34 68 75 77 80 82 92 801 35 38 48 54 72 84 93 902 33 36 38 59 60 67 74 75 79 92 1001 03 05 07 08 18 26 42 43 61 టు 64 68 70 72 టు 75 78 79 81 టు 86 90 91 92 94 1114 16 23 40 44 47 54 58 62 69 టు 76 78 టు 82 84 86 87 88 91 1203 10

భాషా విజ్ఞాన్

15 31 39 43 58 67 70 77 101 5 11 18 24 45 47 50 55 టు 58 68 75 202 4 8 15 19 20 23 26 28 52 46 50 53 62 64 66 67 68 71 72 79 301 4 టు 8 10 11 12 21 33 46 51 52 55 65 70 77 టు 80 82 87 88 90 91 93 97 413 19 21 26 39 41 56 59 71 80 13 92 530 57 74 75 74 75 82 86 607 9 12 21 23 25 31 33 34 49 52 53 69 76 టు 79 88 704 13 14 22 24 34 46 టు 49 51 53 57 62 65 69 73 టు 77 82 801 3 8 17 19 21 24 32 47 77 80 టు 88 90 95 99 910 11 19 టు 27 30 టు 34 37 39 41 42 46 51 82 88 14 1005 19 21 32 52 54 56 1111 15 28 టు 37 39 42 49 55 61 64 70 81 87 88 1212.

దానాలపైపన్ను: మరికొన్ని మినహాయింపులు

లోక్‌సభలో ఆర్థికమంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23: "పిల్లల చదువులకోసము, బోనస్సు, పారితోషికము, పింఛను మొదలైనవాటికోసము చేసే దానాలమీద పన్ను వెయ్యరు" అని ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ నేడు లోక్‌సభలో ప్రకటించారు.

శ్రీ దేశాయి నేడు దానసుంకం బిల్లును లోక్‌సభలో ప్రతిపాదించారు. దీన్ని పరిశీలన సంఘానికి పంపాలని, ఆ సంఘం 1958 మే 1 లోగా నివేదికను అందజేయవలసి వుంటుందని ఆయన సభవారికి తెలియజేశారు.

పైన తాను పేర్కొన్న రకం దానాలమీద పన్ను వెయ్యాలన్న భావం ప్రభుత్వానికి లేదని ఆయన చెప్పారు. ఆసలు అటువంటి దానాలను ఈ సుంకం క్రిందకు తీసుకురావడం భావ్యం కాదని గూడా ఆయన అన్నారు. "అందువల్లనే నేను ప్రత్యేకంగా ఈ దానాలమీద సుంకం పడకుండా చేసూ, ఆ విషయాన్ని ఆవిధంగా బిల్లులో గూడా ఉటంకిస్తున్నాను" అన్నారు.

దానసుంకం విధింపు విషయంలో చేశం అంతటా ఏకరూపతత్వం వుంది గనుక, పార్లమెంటుకు దీన్ని గూర్చి అనుమానాలు అవసరం అని, ఈ సుంకాన్ని విమర్శిస్తున్న వాళ్ళు గూడా ప్రధాన సూత్రాలను విమర్శించడం లేదని, కొన్నికొన్ని అంశాలను మాత్రమే విమర్శిస్తున్నారని చెప్పారు. "అదికాక, ఈ విమర్శలు ఈ సుంకం అసలుసంగతి ఏమిటో అర్థం కాక పొవడంవల్ల వస్తున్నాయి. అందువల్ల నే దాన్ని పరిశీలన సంఘంకు పంపిస్తున్నాము. వారు అందులో మరికొన్ని అంశాలను విశదం చేయగలరని అనుకుంటున్నాము" అన్నారు.

బిల్లులోని అంశాలు

అతిర్వాత శ్రీ దేశాయ్ బిల్లు లో ప్రధానాంశాలను వివరించారు. (1) వ్యక్తులు, హిందూ సమిష్టి కుటుంబాలు, వ్యాపార సంస్థలు, సంఘాలు, కంపెనీలు, చేసే దానాలమీద సుంకం వుంటుంది. (2) అయితే రాజకీయ పన్ను చట్టంక్రింద ధర్మసంస్థలుగా గుర్తింపబడినసంస్థలుచేసే దానాలమీద సుంకం వుండదు. (3) అట్లాగే ప్రభుత్వం ఇట్టిన కంపెనీలు, కేంద్రప్రభుత్వము, రాష్ట్ర ప్రభుత్వాలు నెలకొల్పిన కార్పొరేషనులు, 6 గురు అంతకంటె అధికం వ్యక్తులచేత నడిపించబడుతున్న పబ్లిక్ కంపెనీలు, ఈ పబ్లిక్ కంపెనీల తాలూకు అనుసంబంధపు కంపెనీలు చేసే దానాలమీద గూడా సుంకం వుండదు. (4) ఈ సుంకాన్ని ఒక సంవత్సరంలో ఇచ్చిన దానాల మొత్తం లెక్కజేల్చి, దానిమీద వేస్తారు. (5) రాజకీయ పన్ను విషయంలో అనుసరిస్తున్న పద్ధతినే, ఈ పన్ను విషయంలో గూడా అనుసరిస్తారు.

పన్ను రేటును తెల్పే పద్ధతి

పోతే ఈ పన్ను రేటు తేల్పడం కోసం ప్రభుత్వం అనుసరించబోతున్న విధానం ఎట్లా ఉంటుందో గూడా శ్రీ మొరార్జీ తెలియజెప్పారు. ఒక సంవత్సరంలో చేసిన దానాల మొత్తాన్ని బట్టిగాక, ఆ క్రితం నాల్గు సంవత్సరాలుగా చేసి వచ్చిన దానాల మొత్తాలనుగూడా దృష్టిలోపెట్టుకొని ఈ పన్ను రేటు నిర్ణయించబడుతుంది అన్నారు. అంటే ఏసంవత్సరం దానాలమీద పన్నులు విధించబోతున్నారో, దానితో గూడా మొత్తం ఐదు క్రితం సంవత్సరాలలో చేసిన దానాల మొత్తాన్ని తేల్చి ఆమొత్తంప్రకారం పన్ను ఎంత వెయ్యాలో నిర్ణయిస్తాను. ఈ పన్ను వేస్తున్నారుగదాఅని, కొన్ని సంవత్సరాలమొత్తంమీద ఈ దానాలనుపంచి, పన్ను భారాన్ని తగ్గించుకు నేందుకు జరిగే అల్పప్రయత్నాలను అరికట్టడం కోసం తాము ఈపద్ధతి అనుసరించవలసి వస్తున్నదని శ్రీ దేశాయ్ వివరించారు.

1957 ఏప్రిల్ 1 ముందు దానాలు

దానం మొత్తాన్ని తేలుస్తున్నప్పుడు, 1957 ఏప్రిల్ 1 కి ముందుచేసిన దానాలను లెక్కలలోకి తీసుకొరని, అట్లాగే సిఖారాదు వ్యాపారపు పద్దులను గూడా, ఈ మదింపులో చేర్చరని శ్రీ దేశాయ్ చెప్పారు. "ఇంకా ఈ బిల్లులోని అంశాలేమన్నా క్లిష్టంగావున్నవుంటే, పరిశీలనసంఘం వాటిని సవరిస్తుంది" అని హామీ ఇచ్చారు.

దానం అంటే నిర్వచనం

"దానం" అన్నమాటను, ఈ బిల్లులో ఇట్లా నిర్వచించారు. "స్వచ్ఛంగా, ఫలాపేక్ష లేకుండా, ఆస్తిని ఇంకొకరికి అర్పించడం దానం." అంటే ఫలాపేక్ష రహితమైన స్వచ్ఛంద సమర్పణం దానం అన్నమాట. అయితే, ఈ నిర్వచనంక్రిందకు పూర్తిగా రాని కొన్ని రకాల సమర్పణలనుగూడా దానాల క్రింద ఈ బిలు తేలుస్తోంది. ఉదాహరణకు: తగినంత ప్రతిఫలం పుచ్చుకోకుండా ఆస్తులను ఒకరికి సమర్పించినా, అది దానంగా నే పరిగణింపబడుతుంది. అట్లాగే, ఒక ఆస్తివిషయంలో హక్కులను వదులుకోవడం లేక సమర్పించడం గూడా దానమే అవుతుంది. ఈ నిర్వచనం లేకపోతే, పన్ను ఎగవెయ్యడం తేలిక అవుతుంది. కనుక, దీనిని ఈ బిల్లులో పొందుపరిచారు.

ఒక క్రొత్తవిశేషం

ఈ బిల్లులో ఒక క్రొత్త విశేషం వుంది. పన్నును ఖచ్చితంగా పత్రాలనికి చెల్లించే వారికి ముందరా ఇచ్చే ఏర్పాటును ఇందులో పొందుపరిచారు. 10 వేలు, అంతకుమించి దానాలు చేస్తున్నవాళ్లు ఆ దానాలను చేసిన 15 రోజులలోగా, బిల్లులో ఉటంకింపబడి వున్న పద్ధతి ప్రకారం పన్నును చెల్లించివేస్తే, వారికి, ఆ చెల్లించిన మొత్తాలలో 100 కి 10 రూపాయలచొప్పున ముందరా ఇచ్చివేస్తారు.

దీనివల్ల మూడుకోట్లు ఆదాయం

ఈ పన్నువల్ల ఎంత ఆదాయం వస్తుందో ఖచ్చితంగా చెప్పడానికి తగిన ఆధారాలు లేకపోయినా, మూడు వాడీగా సాలుకు 3 కోట్లు రావచ్చునని శ్రీ మొరార్జీ అంచనా వేశారు. "ఈ పన్ను అతిప్రధానమైంది. ఇందుకు రెండు కారణాలు వున్నాయి. ఒకటి, అసలు స్వతః ఇది ప్రధానమైంది. రెండు, ఈ పన్నువల్ల, ఇతరపన్నులలోవున్న దోషాలు, లోపాలు సర్దుబాటు అవుతాయి. ఈ విషయాన్ని నేను ప్రధానంగా నేను సభివారికి వివేదించదలచుకున్నాను" అన్నారు.

ముడిఫిలింకోత

చిత్రపారిశ్రామికుల ఆందోళన

ప్రభుత్వానికి నాగిరెడ్డి ప్రభృతుల విజ్ఞప్తి

మద్రాసు, ఏప్రిల్ 24: ముడిఫిలిందిగుమతిని నూరింట 60 వంతులు తగ్గించాలన్న నిర్ణయాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని దక్షిణభారత చలనచిత్ర నిర్మాతలు విజ్ఞప్తిచేశారు.

చలనచిత్ర నిర్మాతలు, స్టూడియో యజమానులు నిన్న సాయంత్రం దక్షిణ భారత ఫిలిం వాణిజ్యమండలి కార్యాలయంవద్ద సమావేశమై భారత ప్రభుత్వం ప్రకటించిన 60% ముడిఫిలిం దిగుమతి కోతనూర్చి చర్చించారు. సభకు శ్రీ టి. ఆర్. సుందరం అధ్యక్షతవహించారు.

దిగుమతుల కోతకు ఆందోళన వ్యక్త పరచి, కేంద్ర రాష్ట్రప్రభుత్వాలకు విదేశీ వినిమయం సంపాదించి పెట్టేటువంటివీ, లక్షలాది ప్రజలకు జీవనోపాధి కల్పిస్తున్నటువంటివీ చలనచిత్ర పరిశ్రమను దిగుమతికోతను తీసివేసి బ్రతికి బాగుపడనీయండని కోరుతూ తీర్మానాలు చేశారు.

సభా ప్రారంభంలో అధ్యక్షుడు శ్రీ సుందరం దిగుమతి కోత ఫలితంగా చలనచిత్ర పరిశ్రమలో ఏర్పడిన కష్ట పరిస్థితిని వివరించి కోతను ఎత్తివేయాలని చెప్పారు.

వాహిని, విజయ స్టూడియోల అధిపతి శ్రీ బి. నాగిరెడ్డి ముడిఫిలిం దిగుమతి కోత చలనచిత్ర పరిశ్రమకు గొడ్డలిపెట్టు లాంటిదని అన్నారు.

చిత్రాల నిడివిని తగ్గించాలంటూ సమాచారశాఖ మంత్రి చేసిన ప్రకటనపై మాట్లాడుతూ నిడివి సమస్య భారతీయ చిత్రాలకు సంబంధించిన ఒక విలక్షణమైన సమస్య అని శ్రీ నాగిరెడ్డి చెప్పారు. మన దేశంలో సామాన్య జనానికి పాటలు, ఆటలేగాక నవీన రంగా కథను చూపిస్తేగాని చిత్రం నచ్చనిది అన్నారు.

చివరికి శ్రీ రెడ్డి మంత్రులకు, ఉద్యోగులకు ఈ సమస్యను సానుభూతితో పరిశీలించి ముడిఫిలిం దిగుమతి కోతను ఎత్తివేయాలని విజ్ఞప్తిచేశారు.

కొంత నిర్వచనిని ఏమీ బాధిత తీసుకోకుండా చిత్రాల నిడివిని 15 వేల అడుగులకు పరిమితం చేయాలంటూ జూలై 27 తేదీన చేసిన నిర్ణయాన్ని పునర్విచారించాలని కోరారు.

15 వేల అడుగుల లెక్కన అనుమతి పత్రాలు పొందివున్న నిర్మాతలకు పాజిటివులను విడుదల చేసుకొనుటకు ముడిఫిలిం పరిమాణం అనుమతి పత్రాలు ఇవ్వటానికి మండలి తాలూకు ముడిఫిలిం సంఘానికి అధికారం ఇచ్చారు. ఇకముందు అనుమతి ఇచ్చే విషయంలో చిత్రాల నిడివి 15 వేల అడుగులకు మించి వుండరాదు. అంతకు లోపు నిడివిగల చిత్రాలకు వాని నిడివిని బట్టి అనుమతి పత్రాలు జారీ చేస్తారు. పాత చిత్రాల పునర్ముద్రణకు కూడా వాటి నిడివినిబట్టి ముడిఫిలింకు అనుమతి పత్రాలు ఇస్తారు.

కీయుతులు ఎ. వి. మెయప్పన్, నాగిరెడ్డి, బి. యన్. రెడ్డి, హెచ్. యం. రెడ్డి, డి. కొండారెడ్డి, వి. నాగయ్య, యం. జి. రామచంద్రన్ చర్చలో పాల్గొన్నారు.

ఆయుర్వేద మాసపత్రిక ప్రచురణ

బందరు, ఏప్రిలు 22: విజయవాడనుండి "ఆయుర్వేద మెడికల్ ప్రాక్టీషనరు" మాసపత్రిక ప్రచురించుటకు శ్రీ కవిరాజ మోహన్ కృష్ణప్రసాద్ కలక్టరు వద్ద నేడు డిక్లరేషను పొందారు.

టారిఫ్ కమిషన్ అధ్యక్షుడు

బొంబాయి, ఏప్రిల్ 23:— శ్రీ సి. రామసుబ్బన్ ఇవాళ టారిఫ్ కమిషన్ అధ్యక్షుడుగా శ్రీ కె. ఆర్. దామోదర్ నుండి పదవిని స్వీకరించారు. శ్రీ రామసుబ్బన్ అయిదేళ్ళ నుండి కమిషన్ సభ్యుడుగా వుంటున్నారు.

టాంసిల్‌పైంటు

యీ మందు రెండు పూటల రాయుచుండిన గొంతులోని ఉండెల (Tonsils) వాపును, పెరుగుదలను తగ్గించి స్వస్థతకు తెచ్చును. పెంపీసారు. 2. అన్ని మందులవాపుల్లో దొరకును. ఓషధి ఫార్మక్యూటికల్స్, గుడివాడ.

IS:395 ISI

బ్యాచిలర్ మార్క్ ఇండియన్ స్టాండర్డ్స్ ఇన్‌స్టిట్యూషన్, గవర్నమెంటు ఆఫ్ ఇండియా వారు జారీచేసినది.

AMCOS for ENDURANCE

ఈ 'బ్యాచిలర్' మార్క్ అమ్కో యొక్క శ్రేష్ఠత, నమ్మకమునకు ఆర్యాత్మము, నిదర్శనము. యోగ్యతాపత్రము.

డిస్ట్రిబ్యూటర్లు: అడిసన్ & కో. (ప్రైవేట్) లి., మద్రాసు-2.

PANAMA RAZOR BLADE

లక్షలాది ప్రజలు తిరుగ

పెనామా బ్లేడ్లు

వాడుచున్నారు

ఎందుకన అవి చాలా మంచివి

★

యిప్పుడే

పెనామా యెందుకు వాడి చూడకూడదు.

సెలవల్లో

పర్వత ప్రాంతాలకు వెళ్లండి!

ఉత్తర భారతం: కాశ్మీరు, డల్‌హౌసీ, కులూ-కాంగ్రా, సిమ్లా, మసూరీ, నైనితాల్, కుమావ్ హిల్స్.

తూర్పు భారతం: దార్జిలింగ్, కుర్సియాంగ్, కాలింపాంగ్, షిల్లాంగ్, రాంచి.

మధ్య భారతం: పచ్ మఢి.

పశ్చిమ భారతం: అబూశిఖరం, మహాబలేశ్వర్, మాథెరాన్.

దక్షిణ భారతం: ఉదకమండలం, కూనూరు, కోటగిరి, పీరమేడు, కుత్రాలం, కొడైకెనాల్, నందీ కొండలు.

టూరిస్టు డిపార్ట్‌మెంటు,

ట్రాన్స్‌పోర్టు, కమ్యూనికేషన్ల మంత్రిత్వం, న్యూఢిల్లీ.

ఇతర వివరాలకు ఈ క్రింది వారికి వ్రాయండి:

బొంబాయి, కలకత్తా, ఢిల్లీ, మద్రాసు, ఆగ్రా, హైదరాబాదు, లక్నో, బెంగుళూరు, భోపాల్ - సాంచి, భువనేశ్వర్, కొచ్చిన్, జైపూర్, జార్జిలింగు, ఉదకమండలం, సిమ్లాలలో గల భారతప్రభుత్వ టూరిస్టు కార్యాలయాలు.

DA-58 / 28